ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★ Telephone 74343

బతేశ్వర్ రేవులు

ఆగ్రా, మార్చి 27— ఇక్కడికి సుమారు 65 కిలో మీటర్ల దూరంలో వున్న బతేశ్వర్ రేవులు మహాభారత కాలంనాటివని భారత పురాతత్వ పరిశోధన సంస్థకు చెందిన నిపుణుల బృందం నిర్ధారించింది. అయితే, ఈ రేవుల వెంబడి వున్న నలభై ఆలయాలు మూడు వందల యేళ్ళనాటవేనట. వాటి నిర్మాణంలో మొగల్ రీతి చాలావరకు కనిపిస్తున్నట్లు, మసీదు నమూనాలో అధిక భాగాన్ని నిర్మించినట్లు ఈ పురాతత్వ పరిశోధక బృందం పేర్కొన్నది. బతేశ్వర్, కొరిపూడుల మధ్య మహాభారతం, మౌర్య యుగాల నాటి చెక్కుచెదరని మృణ్మయ పాత్రలు కనిపించినట్లు ఆ బృందం వెల్లడించింది.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : వార్ల వెంకటేశ్వరరావు

123320

తబలిస్టు కావలెను

తబలా వాయించడంలో ప్రావీణ్యం కలిగిన మనిషు కావలెను. అదనంగా మరేదైనా వాయిద్యంలో కూడా ప్రవేశం ఉన్న వారికి ప్రాధాన్యత యివ్వబడును. మంచి జీతమూ, ఉచిత వసతి యేర్పాట్లూ కలవు.

10-4-72 లోగా అప్లికేషన్లు సెక్రటరీ, గౌతమ బాల విహార్, హిర్ కాలనీ పోస్టు, నల్గొండ జిల్లా వారికి పంపవలెను.

సంపుటి 12 :: సంచిక 264 | విజయవాడ, మార్చి 28, 1972 మంగళవారం | 6 పేజీలు 18 పైసలు (Inclusive of Excise Duty)

"అన్ని పార్టీలతో చర్చల అనంతరం భూసంస్కరణలు"

అసెంబ్లీలో ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు హామీ

సర్వీసుల ప్రాంతీయకరణ గురించి కేంద్రంతో సంప్రతిస్తున్నట్టు ప్రకటన

112-25 ఓట్ల తేడాతో గవర్నర్ ప్రసంగానికి శాసనసభ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 27—

లెజిస్లేచర్ ఉభయసభల సంయుక్త సమావేశంలో గవర్నర్ ప్రసంగంపై చర్చ అనంతరం అభినందన తీర్మానాన్ని నేడు రాష్ట్ర శాసనసభ 112-25 ఓట్ల తేడాతో ఆమోదించింది.

నాలుగు రోజుల చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు భూసంస్కరణలు అమలు జరపడానికి ప్రభుత్వం గట్టిగా పూనిక వహిస్తుందని ప్రకటించారు. అయితే ఇది పార్టీలకు అతీతమైన సమస్యగా వుండాలని చెప్పారు.

గవర్నర్ ప్రసంగంపై అభినందన తీర్మానానికి ప్రతిపక్షం ప్రవేశ పెట్టిన సవరణలన్నీ మూజువాణీ ఓటుతో గాని, లేదా ఓటింగ్‌తో గాని వీగిపోయాయి.

ఓటింగ్ జరగాలని ప్రతిపక్షం పట్టుబట్టి సవరణలపై ఒకటి-గమ్మల్ల వ్యవస్థను రద్దుచేయరాదన్నది. దీనికి వరసగా 112-30 ఓట్ల తేడాతో తిరస్కరించారు.

ఈ సవరణపై ఓటింగ్‌లో మాజీముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుతో సహా ఇద్దరు ప్రతిపక్షం సభ్యులు ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేశారు.

భూ సంస్కరణలు : ముఖ్యమంత్రి హామీ

అంతకుముందు గవర్నర్ ప్రసంగంపై నాలుగు రోజుల చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. ఇలా అన్నారు:

భూసంస్కరణలు అమలుపరచడానికి ప్రభుత్వం గట్టిగా పూనిక వహించుకుంది. కాబట్టి ఈ విషయంలో ఎవరికి ఎట్టి అనుమానాలు వద్దు. ఇది పార్టీలకు అతీతమైన సమస్యగా భావించాలి, కనుక సమస్యను అన్ని పార్టీలతోను సంప్రతించుకొను."

విద్యుదీకరణ పథకం కేంద్ర కార్యాలయం

విజయవాడ వద్దనే మద్రాసు—విజయవాడ విద్యుదీకరణ పనుల కేంద్ర కార్యాలయం ఏర్పాటు చేయడానికి రైల్వేమంత్రి అంగీకరించారని, నన్నే ఢిల్లీలో కలసి మంత్రితో కలుసుకున్నప్పుడు అంగీకారం తెలిపారని శ్రీ నరసింహారావు చెప్పారు.

తెలంగాణలో ఉద్యోగాల విషయంలో ప్రాంతం ప్రకారం కే ప్రాధాన్యం యివ్వాలన్న మాటానికి ప్రభుత్వం కట్టుబడివుంది. ఈ విషయంలో మాటతప్పే సమస్య లేదని అయన పేర్కొన్నారు

అయితే ఈ విధానం ఏ మేరకు ఎంత భాగ అమలు పరచగలం, సర్వీసుల ప్రాంతీయకరణ పద్ధతిద్వారానా లేక రాష్ట్రాలను పునర్విభజించడంద్వారానా అన్న సమస్యను కేంద్రప్రభుత్వము పరిశీలిస్తున్నదని శ్రీ నరసింహారావు తెలిపారు.

మత సంస్థలపై నిశిత విమర్శ

తనకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో మత సంస్థ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ నిశితమైన ఆరోపణలతో ప్రచారం సాగిస్తున్నందుకు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. విమర్శించారు. ముస్లిములుగాని, హిందువులుగాని జాతీయ వ్యతిరేక శక్తులన్నింటినీ కలిసి గట్టిగా ప్రతిఘటించగలదని ఆయన ప్రకటించినప్పుడు కాంగ్రెస్ సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

వాకాడు విద్యాసంస్థల సమస్య

నెల్లూరు జిల్లాలో వి. వాకాడు వద్ద వున్న విద్యాసంస్థల వసతిగృహం గురించి శ్రీ వి. వి. మల్లారెడ్డి (ఇండి) చేసిన తీవ్రమైన ఆరోపణలను కూడా ముఖ్యమంత్రి త్రోసిపుచ్చారు. కలెక్టర్ నివేదికకోసం ఎదురుచూస్తున్నానని, ఆ నివేదిక అవసరమైన చర్యలు తీసుకోగలనని అయన చెప్పారు.

మరింత స్పష్టమైన సమాధానం శ్రీ రెడ్డి, కల్పనలభాన్ని కోరగా, వివరణ నివేదిక గురించి, తనకున్న చర్యల గురించి వచ్చే సమావేశంలో ఒక ప్రకటన చేయగలనని శ్రీ పి. వి. చెప్పారు.

బియ్యం ఎగుమతులు

ముఖ్యమంత్రి 90 కిమీ ల ప్రసంగంలో చేసిన మరొక ముఖ్యమైన ప్రకటనలో రాష్ట్రంనుంచి ప్రయివేట్ వ్యక్తుల బియ్యం ఎగుమతులను ప్రభుత్వం అనుమతించదలిచింది. ప్రభుత్వ ఆహారసంస్థ ద్వారానే (కార్పొరేషన్) ఎగుమతులు జరుగుతాయని అన్నారు.

దుర్బల వర్గాలకోసం పథకాలు

దుర్బల వర్గాల జీవన పరిస్థితులు మెరుగు పరచేందుకు, త్వరగా అమలుజరపవలసిన అవసరం దృష్ట్యా పథకాలు రూపొందించవలసిందిగా ప్రభుత్వంలో వివిధ శాఖలను తాను కోరానని శ్రీ నరసింహారావు తెలిపారు.

సభ్యులు తెచ్చిన అనేక అంశాలకు ముఖ్యమంత్రి వివరంగా సమాధానాలు ఇచ్చారు.

మంచినీటి పథకాల గురించి ప్రస్తావించి అయన, ఇంతవరకు రాష్ట్రంలో ప్రభుత్వం 38 వేల బావులు తవ్వించిందని చెప్పారు. దుర్భిక్షపరిస్థితి వర్షాభావంవల్ల పిలలో కొన్ని ఎండిపోయాయి అన్నారు.

అందువల్ల రిగ్స్ సహాయంతో ఇంకా కొన్ని తవ్వాలని నిర్ణయించామని చెప్పారు.

ఇప్పుడు రాష్ట్రంలో 30 రిగ్‌లు పని చేస్తున్నవని, మరి 30 రిగ్‌లు అవసరమని కేంద్రాన్ని కోరామని, విద్యుత్తు కిలో పని చేసే డ్రిల్స్ కూడా అడిగామని శ్రీ నరసింహారావు చెప్పారు. యీ ప్రాతిపదికపై మంచినీటి సమస్యను పరిష్కరించిగలమని సభకు హామీ ఇచ్చారు.

గ్రామీణ ఉపాధి పథకం

గ్రామాలలో ఉపాధికోసం తలపెట్టిన బృహత్ పథకం గురించి ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి 1971-72 లో 21 జిలాలకు 319 లక్షల రూపాయలు కేటాయించామని, ఇందులో 1973 ఏప్రిల్ ఆఖరికి 240 లక్షలు ఖర్చు చేశామని అన్నారు. మిగతా మొత్తం ఈ నెలాఖరులోగా ఖర్చుకాగలదన్నారు. మరి 319 లక్షల రూపాయలు 1972-73 బడ్జెట్‌లో కేటాయించామని చెప్పారు.

దుర్భిక్ష ప్రాంతాలన్నిటా—రాయలసీమ ప్రాంతాలు, మహబూబ్‌నగర్, నల్గొండ, ఒంగోలు ప్రాంతాలలో గ్రామీణ పథకాలు చేపట్టామని అన్నారు.

భూసంస్కరణలు

భూమి యాజమాన్యానికి సంబంధించిన హక్కుల రికార్డులు సిద్ధంకావాలని, ఇవి భూసంస్కరణల అమలుకు మూలాధారమని ముఖ్యమంత్రి అన్నారు. ఇందుకోసం విడుదు రూపొందించిన పథకం అమలులో వున్నదని, కనీసం రికార్డుల తయారీ ఒక సంవత్సరమైనా పడుతుందని అయన అన్నారు.

అసలు, ఇంతకు ప్రవేశపెట్టాలనుకుంటున్న భూ సంస్కరణలు ఏమిటో ముందు సభ్యుల మనస్సులో స్పష్టంగా వుండాలని ముఖ్యమంత్రి చెప్పారు.

అందువల్లనే ఈ సమస్యపై తాను వివిధ పార్టీల సభ్యులతో సంప్రతింపులు జరపాలని భావిస్తున్నానని అన్నారు.

భూ సంస్కరణల వంటి సమస్యపై అభిప్రాయభేదాలు తగవని, పార్టీ విధేయతకు అతీతంగా ఇది వుండాలని అయన అన్నారు. నిర్మాణ ఏర్పాట్లన్నింటిని అత్యవసరంగా చేయడానికి ప్రభుత్వం అర్యత తీసుకోగలదని అన్నారు.

పరిశ్రమలు

రాష్ట్రంలో పెద్ద పరిశ్రమల నిర్మాణానికి సంబంధించిన ప్రణాళిక గురించి ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో పెద్ద పరిశ్రమల ఏర్పాటు ఎక్కువ జరగవలసిన అవసరం వుందని కేంద్రం అంగీకరించినదని చెప్పారు.

ఎరగుండ్ల, తాండూరులవద్ద త్వరలోనే సిమెంటు ఫ్యాక్టరీలు ఏర్పడనున్నట్టు తెలియజేశారు.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం విషయం గురించి చెబుతూ ముఖ్యమంత్రి, ఆ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తికావడానికి 10 సంవత్సరాల సమయం పడుతుందని చెప్పారు. ఫ్యాక్టరీ నిర్మాణ సాధ్యా సాధ్యాల విచారణ నిపేదిక కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని, అది ఇప్పుడు పరిశీలన వున్నదని అయన తెలియజేశారు. ప్రాజెక్టు నివేదిక తయారు అవుతున్నదన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కార్యక్రమం అమలుకు అవసరమైనదంతా రాష్ట్ర ప్రభుత్వం చేసిందని అయన నొక్కి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ సంస్థలలో స్థానిక ప్రజలకు ఉద్యోగాలు కల్పిస్తున్నారన్న ఫిర్యాదుల విషయం ప్రస్తావించి, నెలకు అయిదువందల రూపాయల వరకు వేతనం వచ్చే ఉద్యోగాలను స్థానికులకు ఇవ్వడానికి నిర్ణయించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

అక్కడక్కడ కొద్దిలోపాలు వుండవచ్చునని, అయితే దానిని అమలుజరుపుతున్నామని శ్రీ నరసింహారావు చెప్పారు. ఈ ఉద్యోగాలలో స్థానిక ఎప్రెంటిస్‌మెంటు ఎర్పాటు ద్వారా చేర్చుకోవడానికి కేంద్రం అంగీకరించిందన్నారు. కాని దురదృష్టకరమైన విషయమేమంటే అయుటిదారు అనేకమంది స్థానిక విద్యనూనాలు ఇస్తూ స్థానిక ఎప్రెంటిస్ పేర్లు నమోదుచేసుకొన్న సంపదనలు అనేకం వున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమస్యను పరిష్కరించవలసి ఉందన్నారు. ఈపరిశ్రమలలో ఎర్పనల్ అ

(మిగతా 2 వ పేజీలో)

న్యూఢిల్లీలో భారతీయ వాణిజ్యం, పరిశ్రమల సమాఖ్య 45 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి

రాజ్యాంగానికి కొత్త సవరణ బిల్లు

భూకమతాల పరిమితి తగ్గింపులో ఎదురైన చిక్కును తొలగించడానికి కేంద్రం చర్య

పార్లమెంట్ ప్రస్తుత సమావేశంలోనే ప్రతిపాదనకు అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 27—

భూకమతాల ప్రస్తుత గరిష్ఠ పరిమితిని తగ్గించినప్పుడు స్వాధీనం చేసికొనగల మిగులు భూములకు మార్కెట్ రేట్ ప్రకారం నష్టపరిహారాలు చెల్లించవలసిన అవసరం లేకుండా చేయడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ఒక బిల్లును ప్రతిపాదించవచ్చునని తెలుస్తున్నది.

రాజ్యాంగంలోని 31-ఎ నూరాన్ని సవరించడానికి ఉద్దేశించిన ఈ బిల్లు ప్రకారం ఇప్పటి భూకమతాల గరిష్ఠ పరిమితిని తగ్గించినప్పుడు సొంత సేద్యం కింద వున్న భూములను స్వాధీనం చేసికొనవలసి వచ్చినప్పటికీ మార్కెట్ విలువకంటె తక్కువ రేటుమీద నష్టపరిహారం మొత్తాన్ని నిర్ణయించడానికి శాసనసభలకు అధికారం లభిస్తుంది.

కొంచెం హడావుడిగా జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రస్తుతం పెక్కు రాష్ట్రాలలో కుటుంబానికి 30 ఎకరాలుగా అమలులోవున్న భూ పరిమితి పన్నెండు లేదా 18 స్టాండర్డు ఎకరాలవరకు తగ్గించాలని నిర్ణయం తీసికొన్న దృష్ట్యా ఈ సవరణ బిల్లు ప్రత్యేక ప్రాముఖ్యాన్ని పొందింది.

కేరళవంటి కొన్ని రాష్ట్రాలు ఇదివరకే గరిష్ఠ పరిమితిని తగ్గించివేశాయి.

భూపరిమితి గరిష్ఠ పరిమితిని తగ్గించినప్పుడు మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారాన్ని చెల్లించవలసిరావడం ఈ విషయంలో రాష్ట్రాలకు పెద్ద ప్రతిబంధకంగా వుంది.

ఇమీందారీ రద్దు విషయంలో లేదా ఇంకేవో పూర్వం గరిష్ఠ పరిమితులను నిర్ణయించిన సందర్భాలలో వలె మార్కెట్ విలువ కంటె తక్కువ రేటు ప్రకారం నష్టపరిహారాన్ని చెల్లించడానికి వీలుగా రాష్ట్ర శాసనసభలకు తగు బిల్లులు చేయడానికి అవకాశం కల్పించకపోతే, ఇట్టి సంస్కరణ తీసికొనిరావడం అసాధ్యమని రాష్ట్రాలు అభిప్రాయపడుతున్నాయి.

వ్యవసాయ మంత్రిత్వశాఖ జరిపిన కొన్ని పరిశీలనల ప్రాతిపదికపై కొన్ని మాసాల క్రింద ముఖ్యమంత్రులు ఈ విషయాన్ని కూలంకషంగా చర్చించారు. కాగా, ఈ సమస్యతో రాజ్యాంగాన్ని సవరించడం అవసరమని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తున్నది.

ఓవర్ హెడ్ టాంకు కూలి ముగ్గురి మృతి

సూర్యాపేట తాలూకా గ్రామంలో దుస్సంఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27— నల్గొండ జిల్లా సూర్యాపేట తాలూకాలోని అన్నాయిగుండ గ్రామంలో నీటి నిలువకు నిర్మాణంలో వున్న "ఓవర్ హెడ్ టాంక్" నిన్నకూలి పోయి, ముగ్గురు కూలీలు-ఇద్దరు స్త్రీలు, ఒక బాలుడు-చెందిన మరణించారని, పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం వల్ల తెలుస్తుంది.

మరి నలుగురికి గాయాలు తగులగా సూర్యాపేట ఆసుపత్రిలో చేర్చినట్టు పత్రికా మానంలో పేర్కొన్నారు.

రక్షిత నీటి సరఫరా పథకం క్రింద ఒక బావిపై ఈ టాంక్ నిర్మిస్తున్నట్టు తెలుస్తున్నది.

శుక్రగ్రహానికి రష్యాచే కొత్తరోదసీ నౌక ప్రయోగం

మాస్కో, మార్చి 27— సోవియెట్ యూనియన్ నేడు మనుష్యులులేకుండా శుక్రగ్రహానికి వెనెరా-8 రోదసీ నౌకను విజయవంతంగా ప్రయోగించినట్టు టాస్ వెల్లడించింది.

ఈ కొత్త రోదసినౌక వచ్చే జూలైలో శుక్రగ్రహం వాతావరణాన్ని పరిశీలించగలదు.

ఈ రోదసి నౌకలోని అవరోహణ భాగం శుక్రగ్రహ వాతావరణంలో సురక్షితంగా ప్రవేశించి, శాస్త్రీయ పరిశోధనలు జరపగలదని భావిస్తున్నారు.

దీని బరువు 1180 కిలో గ్రాములు. అందులోని పరికరాలు సక్రమంగా పని చేస్తున్నాయి.

శుక్రగ్రహానికి ఈ నౌక వయమించే దన్నుకు మార్గమధ్యంలో గ్రహాంతర రోదసీ లోతిక లక్షణాలు, తదుపరి ఉదయించి కేంద్రీకృతమైన ప్రదేశాలలో మార్పులు సోలార్ ఫ్లాస్మాలో అటు పోటులవంటి వాటిపై పరిశోధనలు జరుపుతుంది.

రాజ్యసభకు ఆచార్య రంగా పోటీ

కొత్తగా మరికొందరు నామినేషన్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27— అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాజ్యసభకు జరగనున్న ఎన్నికలలో పోటీ చేయడానికి నేడు ఆచార్య ఎన్. జి. రంగా తన నామినేషన్ దాఖలు చేశారు.

ఆచార్యరంగా నామినేషన్ పత్రాలను శ్రీ వి. రత్నసభాపతి, శ్రీ టి. సుబ్బరామయ్య, శ్రీ యార్లగడ్డ వెంకటరావు, శ్రీ వి. నరసింహారావు ప్రతిపాదించారు.

శ్రీ బెజవాడ పాపిరెడ్డి కూడా రాజ్యసభ ఎన్నికలకు తన నామినేషన్ వేశారు. ఆయన నామినేషన్‌లను శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రతిపాదించారు.

నేడు నామినేషన్‌లు దాఖలుచేసినవారిలో శ్రీ ఇ. భవానీప్రసాద్ మరొకరు. ఈయన పేరును శ్రీ ఎ. శ్రీరాములు ప్రతిపాదించారు. మొత్తం 231 మంది సభ్యులు గల అసెంబ్లీ స్వతంత్ర పార్టీ సభ్యులు ఇద్దరు మాత్రమే వున్నారు.

ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలలో అయిదింటికి కాంగ్రెసు పోటీ చేస్తున్నది.

నామినేషన్లు వేయడానికి ఆఖరి రోజు మార్చి 29 వ తేదీ

బాంకాక్‌లో రాష్ట్రపతి శ్రీ గిరికి ఘన స్వాగతం

బాంకాక్, మార్చి 27—

భారత రిపబ్లిక్ ప్రెసిడెంట్ శ్రీ వి.వి. గిరి నేడు థాయ్‌లాండ్ వచ్చినప్పుడు ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఇండియా-థాయ్‌లాండ్ దేశాలమధ్య చారిత్రక, సాంస్కృతిక, ధార్మిక సంబంధాల విశిష్టతను శ్రీ గిరి ఉగ్గడించారు. ఆయన థాయ్‌లాండ్‌లో మూడు రోజులు పర్యటిస్తారు.

శ్రీ గిరికి బాంకాక్ మేయర్ విన్యూ అంకనారక్ సన్మానం జరిపారు. ఆ సందర్భంగా శ్రీ గిరి మాట్లాడుతూ, ఉభయ దేశాలమధ్య సంబంధాలు అనేక శతాబ్దాలనాటివని చెప్పారు.

"మనకు ఉమ్మడి వారసత్వం, ప్రాచీన సంస్కృతి వున్నాయి" అని శ్రీ గిరి అన్నారు.

శ్రీ గిరికి, ఆయన సతీమణికి బాంకాక్ లోని డాన్‌మువాంగ్ విమానాశ్రయంవద్ద థాయ్‌లాండ్ రాజు భూమిబోల్, రాణిసిరికిత్ స్వాగతం చెప్పారు.

శ్రీ గిరి థాయ్‌లాండ్ సైనిక అధికారులు ఎల్టి మార్షల్ థానోమ్ కిట్టికాచోర్న్, జనరల్ ప్రభాస్ చరుపధీప్‌లను, ఇతర సైనిక పాలకులను కలుసుకున్నారు.

శ్రీ గిరి దంపతులు, రాజు-రాణి ప్రత్యేక కార్లలో గ్రాండ్ పాలస్‌కువెళ్ళారు. అక్కడ గిరి దంపతులు వుంటారు.

నగరంలోని ప్రధాన మార్గాల నన్నిటా భారత జాతీయజెండాలు గిరి బొమ్మతో చిత్రపటాలతో అలంకరించారు.

గ్రాండ్‌పాలెస్‌వద్ద విందుతో గిరి మూడు రోజుల థాయ్‌లాండ్ పర్యటన ప్రారంభమవుతుంది. శ్రీ గిరి నేడు రాజు భుమిబోల్‌తోను, మంత్రిమండలి సభ్యులతోను చర్చలు ప్రారంభించారు.

శ్రీ గిరి రేపు బాంకాక్ యుద్ధవీరుల స్మారక చిహ్నంవద్ద పుష్పగుచ్ఛం వుంచుతారు. యూనివర్శిటీలో గౌరవ పట్టా తీసుకుంటారు. జాతీయ పురావస్తు ప్రదర్శనశాల సందర్శిస్తారు. భారత వాణిజ్య మండలి శాఖ ఇచ్చే విందులో పాల్గొంటారు.

థాయ్‌లాండ్ పురాతన భవనాల పునర్నిర్మాణ దృశ్యాలు చూస్తారు, సుప్రసిద్ధ హోటల్‌లో భారతీయులను కలుసుకుంటారు.

బుధవారంనాడు శ్రీ గిరి ప్రసిద్ధికెక్కిన బాంకాక్ పాంరాతి దేవాలయం చూస్తారు. థాయ్‌లాండ్ మంత్రిమండలి సభ్యులతో విందారగిస్తారు; భారతదేశం తరపున తాను విందు ఏర్పాటుచేస్తారు.

గురువారంనాడు తిరిగి శ్రీ గిరి ఇండియా చేరుకుంటారు.

థాయ్‌లాండ్ పర్యటనలో శ్రీ గిరితోపాటు భారత విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ సురేంద్ర పాల్ సింగ్‌తోపాటు ఉన్నతాధికార ప్రతినిధి వర్గం కూడా పాల్గొంటున్నది.

శ్రీ గిరి బాంకాక్ విమానాశ్రయంలో దిగగానే అయన గౌరవార్థం 21 సార్లు థాయ్ సేన ఫిరంగులు ప్రేల్చి, వందనం చెప్పారు. వందనస్వీకారం సందర్భంగా థాయ్ విమానదళాల జెట్స్ గగనతలంలో ఎగిరాయి.

కలకత్తాలో వీడ్కోలు

అంతకుముందు థాయ్‌లాండ్ పర్యటనకై శ్రీ గిరి నేటి ఉదయం కలకత్తానుంచి బాంకాక్‌కు బయలుదేరి వెళ్ళినపుడు, డమ్ డమ్ విమానాశ్రయం వద్ద పశ్చిమ బెంగాల్ గవర్నర్, ముఖ్యమంత్రి ప్రభృతులు వీడ్కోలు చెప్పారు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి వాడకంలో 25 శాతం కోత

వర్షాభావం దృష్ట్యా ఎలెక్ట్రిసిటీ బోర్డు చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 27—

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి వినియోగంపై 25 శాతం కోత విధిస్తున్నట్టు విద్యుచ్ఛక్తి సంస్థ నేడు ప్రకటించింది.

ఈ ఏడాది వర్షాభావం దృష్ట్యాను, జలవిద్యుత్ రిజర్వాయర్‌లలో నీటి కొరత కారణంగాను ఈ అంశము నిర్ణయించారు. ఇది మార్చి 25వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది

ఈ మేరకు విద్యుచ్ఛక్తి సంస్థ వారం రోజుల క్రితమే నిర్ణయం గైకొన్నప్పటికీ ఈ రోజే ప్రజలకు తెలియజేశారు. అంటే ఈ కోత అమలులోకి వచ్చిన రెండు రోజుల తరువాత గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రజలకు తెలియజేశారు.

అసాధారణ గెజిట్‌లో నేడు ఈ క్రింది ఉత్తర్వు ప్రకటించారు:

హెచ్. టి. టారిఫ్ క్రింద 1, 2, 3 తరగతుల ఎల్. టి. టారిఫ్‌లో అయిదవ క్యాటగిరీ క్రింద వచ్చే పారిశ్రామిక సంస్థలు తమ విద్యుచ్ఛక్తి వినియోగాన్ని 1971 ఏప్రిల్ నుంచి 1972 జనవరి పర్యంతంలో పగటి వినియోగంలో 75 శాతానికి మించ నీయరాదు.

వీధి దీపాల విషయంలో విద్యుచ్ఛక్తి వినియోగాన్ని 50 శాతం కోత విధిస్తారు. ఇందుకు కొన్ని బల్బులను తగ్గిస్తారు. తగిన వెన్నెలవున్నప్పుడు వీధి లైట్లను తీసివేయాలి ఇవి 20 అంతకంటె తక్కువ వీధి లైట్లు వున్న గ్రామ పంచాయతీలకు వర్తించదు.

ఇతర గ్రామపంచాయతీల విషయంలో 20 వీధిలైట్లకు మించిన వాటిని వెలిగించరాదు.

విద్యుచ్ఛక్తిని భవనాల అలంకరణకు ప్రకటనలకు, పండుగలకు అలంకరణకు వినియోగించరాదు.

ఎయిర్ కండిషనింగ్‌కు ఉదయం అయిదుగంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయరు.

ప్రస్తుతం విద్యుచ్ఛక్తి వినియోగిస్తున్న వారికి గృహ ప్రయోజనాలకు వ్యవసాయ పనులకు మినహా అదనపు విద్యుచ్ఛక్తి సరఫరా రాత్రి 10 గంటలనుంచి ఉదయం అరు గంటలవరకు మాత్రమే జరుగుతుంది.

హైటెన్షన్ లో టెన్షన్ వినియోగదారులు లోటెన్షన్ విద్యుచ్ఛక్తి వినియోగదారులు తమ విద్యుచ్ఛక్తి వినియోగాన్ని 1971 మార్చినుంచి 1972 ఫిబ్రవరివరకుగల 12 నెలల సగటు వినియోగంలో 75 శాతానికి మించనీయరాదు.

లోటెన్షన్ క్రింద పారిశ్రామిక, వ్యవసాయ పనులకు విద్యుచ్ఛక్తి వినియోగించుకొనే వారికి విద్యుచ్ఛక్తి సరఫరా సాయంత్రం 5.00 నుంచి రాత్రి పదిగంటల వరకు జరగదు.

ఈ కోతనుంచి రైల్వేలకు, ఆస్పత్రులను, రేడియో కేంద్రాలను, హార్బర్, పోర్టులను, టెలిఫోన్లర్లను, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను, ప్రభుత్వ కార్యాలయాలను మినహాయించారు.

నాగార్జునసాగర్‌కు తుంగభద్ర నీటి సప్లయి

ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు సమ్మతించినట్టు అసెంబ్లీలో మంత్రి శ్రీ నరసారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 27—

తుంగభద్ర ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు నాగార్జునసాగర్‌లోకి నీటిని వదలడానికి అంగీకరించినట్టు నేడు అసెంబ్లీలో ఇరిగేషన్ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి ప్రకటించారు. తుంగభద్ర నీరు సరఫరా అయినప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు దారులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోగలవని మంత్రి చెప్పారు.

ఎంత మొత్తంలో నీటిని విడుదలచేయనున్నదీ, ఎ తేదీన సరఫరా చేయనున్నదీ తనకు ఇంకా తెలియలేదని, రెండు, మూడు రోజులలో తాను తిరిగి ఒక ప్రకటన చేయగలనని మంత్రి చెప్పారు

శ్రీ వి. శ్రీకృష్ణ, శ్రీ పి.వి.కె. రావు తింతగలనని స్పీకర్ హామీ ఇచ్చారు.

ప్రభృతులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానంగా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ విషయమై పూర్తి వివరాలు మంత్రికి అందగానే తిరిగి సభలో ప్రస్తావనకు అనుమతించగలనని స్పీకర్ హామీ ఇచ్చారు.

రాష్ట్రపతి పాలన

రాష్ట్రపతి పాలన ఆదివారం ఎత్తివేయబడిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆదివారం రాత్రి 12 గంటల నుంచి రాష్ట్రపతి పాలన విధించబడినది. ఈ విషయమై రాష్ట్రపతి ఆదివారం ఉదయం ఒక ఆజ్ఞ జారీ చేశారు. ఈ ఆజ్ఞ ప్రకారం రాష్ట్రపతి పాలన ఆదివారం రాత్రి 12 గంటల నుంచి విధించబడినది. రాష్ట్రపతి పాలన విధించడానికి ఆదివారం ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశం కావలసి వుండగా, ఆ సమావేశం జరగకుండా రద్దు చేయబడినది.

1972 మార్చి 28 మంగళవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర చైత్ర శుద్ధ తృతీయ
తదుర్దశి: రా॥ 11-35 పుష్య: సా॥ 11-40
వర్జ్యం: రా॥ 7-36 నుంచి 9-22 వరకు

1972 మార్చి 29 బుధవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర చైత్ర పూర్ణిమ
పూర్ణిమ: రా॥ 1-35 ఉత్తర: సా॥ 2-06
వర్జ్యం: రా॥ 11-26 నుంచి 1-12 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

బెదరింపులు, విన్నపాలు

అన్నింటికి మౌనం వహించేవారిని అర్థం చేసుకొనడం ఎంత కష్టమో, అమిత వాచాలత్వంగలవారిని అరంచేసుకొనడం కూడా అంతే కష్టం చైనా నాయకులు సాధారణంగా పెదవులు విప్పరు; వారు ఏమి ఆలోచిస్తున్నదీ ప్రపంచానికి తెలియదు. ప్రెసిడెంట్ భుట్టో ఇండో-పాక్ సమస్యలపై రోజుకొక ప్రకటన చేస్తున్నారు; అయినా, ఆయన ఏమి కోరుతున్నదీ అవగాహన కావడం లేదు.

ఇండియాతో ఎట్టి షరతులు లేకుండా సంభాషణలకు సిద్ధమేనని ఒకసారి, యుద్ధ ఖయిదీలను విడిచిపుచ్చితేనే తప్ప సంభాషణలకు సమ్మతించనని మరొకసారి; ఎక్కడైనా, ఎప్పుడైనా, ఏ స్థాయిలోనైనా సంభాషణలకు సిద్ధమేనని ఒకసారి, ప్రభుత్వాధినేతల స్థాయిలోనే సంభాషణలు జరగాలని వేరొకసారి; గతాన్ని మరచిపోవాలని ఒకసారి, కాశ్మీర్‌ను తాము ఎన్నటికీ మరచిపోబోమని ఇంకొకసారి-ఇంకా పలువిధాలుగా ఆయన స్వవచో విరుద్ధంగా మాట్లాడుతున్నారు.

ఒక క్షణంలో ఇండియాను ఏమేమో బెదిరిస్తారు, మరొక క్షణంలో కన్నీళ్ళు పెట్టుకుని కాళ్ళబేరానికి వస్తారు. ఒక దేశాధినేత ఈ విధంగా క్షణాని కొక మాట మాట్లాడడం, క్షణాని కొక రీతిగా ప్రవర్తించడం విచిత్రమే.

మొన్న ప్రెసిడెంట్ భుట్టో రావల్పిండిలో పత్రికా విలేకరుల గోష్ఠిలో చేసిన ప్రకటననే చూడండి ఢాకాలో పాక్ యుద్ధ ఖయిదీల విచారణ జరగడానికి తాను అనుమతించనని ఆయన ప్రకటించారు విచారణను జరగనివ్వడం, జరగనివ్వకపోవడం తన చేతిలో లేదని తెలియకనే ఈ హెచ్చరికను ఆయన చేశారా?

తాను అనుమతించకపోయినా యుద్ధ ఖయిదీల విచారణ జరిగితే ప్రెసిడెంట్ భుట్టో ఏమి చేయనున్నారు? ఆ విధంగా జరిగితే ఉభయదేశాల మధ్య సంబంధాలు మెరుగు కావడమన్న ప్రశ్నే లేదని దీనికి భుట్టో సమాధానం. పెనుకటికొక యాచకుడు తనకు "భిక్షం వేయకపోతే ఏమిచేస్తానో చూడ"మని ఒక ఇల్లాలిని బెదరించాడట. "ఏమిచేయగల"వని అడిగితే "మరొక ఇంటికిపోయి భిక్ష మడుగుతా"నని యాచకు డన్నాడట. ప్రెసిడెంట్ భుట్టో ఆర్భాటం ఈ కథను జ్ఞాపకం చేస్తున్నది.

అదే సమావేశంలో ప్రెసిడెంట్ భుట్టో యుద్ధ ఖయిదీలను ఇండియా శాశ్వతంగా నిర్బంధంలో వుంచుకోగలనని భావించడం వట్టి భ్రమ మాత్రమే కాగలదన్నారు. అయితే, అదే ప్రసంగంలో ఇండియా కోరితే ఇరవై ఏళ్ళపాటు ఖయిదీలను వుంచుకోవచ్చునని ఆయనే అన్నారు. దీని అర్థం ఏమిటో ఆయనకే తెలియాలి.

ఏమైనా, ప్రెసిడెంట్ భుట్టోను అన్నింటి కంటె ఎక్కువగా బాధిస్తున్నది యుద్ధ ఖయిదీల సమస్య. స్వదేశంలో ఆయన పరపతి దాదాపుగా లుప్తమైపోయింది. ప్రజలలో ఆయనపట్ల తీవ్రమైన అసంతృప్తి ప్రబలివున్నది. తాను ఏదో ఒక ఘనకార్యం సాధించి చూపిస్తేగాని, తన పదవికి, తన ఉనికికి కూడా భద్రత వుండేటట్లుగాలేదు. అందుకే ఆయన ఇటీవలి యుద్ధ ఫలితంగా నిర్బంధితులైన సుమారు లక్షమంది తమ సైనికుల విడుదలను సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు కనిపిస్తుంది.

ఈ లక్ష్యాన్ని సాధించడానికి ప్రెసిడెంట్ భుట్టో చేయవలసింది చాలా వున్నది. బంగ్లాదేశ్‌ను ఒక సర్వస్వతంత్ర రాజ్యంగా గుర్తించడం ముందుగా జరగవలసిన చర్య. ఇప్పటికి పాతిక సంవత్సరాలుగా భారత ఉపఖండంలో తాము పెంచి పోషిస్తున్న ఉదిక్తతకు, ఇండియాపట్ల అర్థంలేని విద్వేషానికి శాశ్వతంగా స్వస్తి చెప్పడం రెండవ చర్య. కాశ్మీర్‌లో పాత యుద్ధ విరమణ రేఖకి బదులు కొత్తది అవతరించినట్టు గుర్తించడం మూడవ చర్య. ఇట్టివే మరికొన్ని చర్యలను—తాను కోరుతున్న శాంతి సంభాషణలకు తోడ్పడగల వాటిని- గైకొనకుండా యుద్ధ ఖయిదీల విడుదలను కోరడం వాస్తవాలను, ముఖ్యంగా ఇటీవలి యుద్ధ ఫలితంగా మారిన పరిస్థితులను గుర్తించని అంధత్వానికి చిహ్నం తప్ప మరొకటి కానేరదు మొన్న రావల్పిండి పత్రికా గోష్ఠిలో చేసినట్టు, తాను పదవీభ్రష్టుడైతే తిరిగి మరొక మిలిటరీ నియంతతో ఇండియా వ్యవహరించవలసిరాగలదని బెదరించడం వ్యర్థం. ఇంతకు ముందు ఇండియా పాకిస్తాన్‌లో ఇదరు మిలిటరీ నియంతలతో తగిన విధంగా వ్యవహరించింది. మరొక మిలిటరీ నియంత అక్కడ అధికారానికి వచ్చి నంతమాత్రాన ఏ విధంగా వ్యవహరించవలెనో ఇండియా నిర్ణయించుకోలేకపోదు.

రాజ్యసభకు శ్రీ జోసెఫ్ ఎన్నిక

హైదరాబాద్, మార్చి 27— ఆంధ్రప్రదేశ్ శాసనసభ టెలీవోటింగ్ వర్గంనుంచి రాజ్యసభకు జరిగిన ఉప ఎన్నికలో గుంటూరు జిల్లా కాంగ్రెసు కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ నూతలపాటి జోసెఫ్ నేడు పోటీ లేకుండా ఎన్నికయ్యారు.

శ్రీ హెచ్. కామ్యూల్ మృతివల్ల ఈ ఉప ఎన్నిక జరిగింది.

పఠనాసక్తి పెంపొందించగల ప్రపంచ పుస్తక ప్రదర్శన

ప్రపంచం మొత్తంమీద పుస్తక ప్రచురణలో భారత దేశం అయిదవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. మన దేశంలో అనేక పుస్తకాలు ప్రచురిస్తున్నప్పటికి పుస్తక పఠనం తక్కువగానే వున్నది. పుస్తక ప్రచురణకంటె దేశంలో పుస్తక పఠనాసక్తిని పెంపొందించడమే ముఖ్యోద్దేశంగా నేషనల్ బుక్ ట్రస్ట్ (భారతీయ పుస్తక నిధి) 1957 లో ప్రారంభమైంది. ఆ ఆశయసిద్ధికోసం ఇంతవరకు అవలంబించిన కార్యక్రమాలలో ప్రతి సంవత్సరం పుస్తక ప్రదర్శనలు జరపడం ఒకటి. ఢిల్లీ, బొంబాయి, మద్రాసులలో ఇటువంటి ప్రదర్శనలు నాలుగు జరిగాయి.

ఈ నెల ఢిల్లీలో జరిగిన ప్రపంచ పుస్తక ప్రదర్శనం ప్రారంభమైంది. 1972 వ సంవత్సరాన్ని అంతర్జాతీయ పుస్తక సంవత్సరంగా ఎన్నుకున్న యునెస్కో కార్యక్రమాలు జరపవ నిశ్చయించింది. దీన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ఈ నెల మార్చి 18 వ తారీఖునుంచి ఏప్రిల్ రెండవతేదీవరకు ఢిల్లీలో ప్రపంచ పుస్తక ప్రదర్శనం జరుపుతున్నది. కేంద్ర విద్య, వాఙ్మయ సేవా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంకింద బుక్ ట్రస్ట్ ఈ ప్రదర్శనకు పారిత్యం వహిస్తున్నది. ఈ కార్యనిర్వాహణలో భారత పుస్తక ప్రచురణ విక్రయ సంస్థల సమాఖ్య ట్రస్ట్‌కు చేయూతనిస్తుంది. కొత్తఢిల్లీలో జనసమర్దంతో కిటకిటలాడే కనాట్ సర్కస్ దగ్గిర విండ్సర్ ప్లేస్‌లో ఈ ప్రదర్శన ఏర్పాటైంది. భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు. ఆకర్షణీయమైన ముద్రణతో, ఉత్తమోత్తమైన గ్రంథాలు గల స్టాల్సుతో, సాహిత్య కవితా గోష్ఠులతో, ఆహ్లాదకర వాతావరణంలో ఈ ప్రదర్శన శోభాయమానంగా వున్నది. ఇందు ముఖ్యంగా పేర్కొనదగినది జాతీయ పుస్తక విభాగం.

1947 తర్వాత, అంటే స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం, మన దేశంలో వివిధ జాతీయ భాషలలో ప్రచురితమైన ఉత్తమ గ్రంథాలు ఈ విభాగంలో ప్రదర్శితమయాయి. ఉదాహరణకు బెంగాలి, గుజరాతీ, మరాఠీ, మలయాళం, ఒరియా, పంజాబీ, అస్సామీ, తెలుగు, తమిళం, ఉర్దూ, కాశ్మీరీ, సంస్కృతం, హిందీ భాషలలోని పుస్తకాలు ఈ విభాగాన్ని అలంకరించాయి.

బాల సాహిత్యానికి కేటాయించిన ప్రత్యేక విభాగంలో పై నుదహరించిన భాషలలోని సాహిత్యం బాలలను విశేషంగా ఆకర్షించింది.

ఇంతేకాదు; పంజాబు, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఒరిస్సా, అస్సాం రాష్ట్రాలలో ఆయా భాషలలోని పుస్తకాలు విడిగా స్టాల్సులో ప్రదర్శితమైనాయి అనేక పుస్తకాలు విక్రయింపబడ్డాయి కూడా.

అంతర్జాతీయ పుస్తకాల విభాగం విడిగా ఏర్పాటయింది. మన దేశాన్ని గురించి విదేశాలలో ప్రచురించిన గ్రంథాలు, ఇతర ఉత్తమ గ్రంథాలు ఈ విభాగంలోని ముఖ్య ఆకర్షణలు. అమెరికా, రష్యా, ఇంగ్లాండు, ఫ్రాన్సు, జర్మనీ, ఆస్ట్రియా, బల్గేరియా, గ్రీసు, జపాను, హంగరీ, చెకోస్లావేకియా, కొరియా, ఇరాన్ ఇందులో పాలొన్న ముఖ్యదేశాలు.

సాంస్కృతిక రాయబారవర్గం కార్యక్రమంకింద అనేక విదేశీ ప్రతినిధి వర్గాలు ఈ సమయంలో మన దేశం రావడం జరిగింది. వీరందరికి బుక్ ట్రస్ట్ ఈ ప్రదర్శనకు ఆహ్వానించింది. బెల్జియం, బల్గేరియా,

ఉషారాణి భాటియా

ఘానా, స్విట్జర్‌లాండ్, అఫ్ఘనిస్తాన్, మారిషస్, నిగేరియా, నేపాల్, బంగ్లాదేశ్ జాంబియా, టాంజానియా దేశాలనుంచి రచయితలు, ప్రచురణకర్తలు, ప్రభుత్వోద్యోగులు ప్రదర్శనలో పాల్గొనడం ఒక విశేషం.

ప్రదర్శనలోని ఇతర ముఖ్య ఆకర్షణలు ఈ కింది విధంగా వున్నాయి:

కోటానుకోట్ల ప్రజలకు పుస్తకాలు అందించి పుస్తక పఠనాసక్తిని పెంపొందించే రీతులు, పద్ధతులు, సాధక బాధకాలు. సులభ పరిష్కారమార్గాలు సూచించే ఒక అంతర్జాతీయ గోష్ఠి ఏర్పాటు చేయబడింది. ఈ "బుక్స్ ఫర్ ది మిలియన్స్" గోష్ఠిని యునెస్కో కార్యనిర్వాహక సంఘ అధ్యక్షులు శ్రీ ప్రేమ్ కృపాలి ప్రారంభించారు మార్చి 19 వ తారీఖునుంచి 21 వరకు జరిగిన ఈగోష్ఠిలో స్వదేశీ, విదేశ నిపుణులు తమ అనుభవం, జ్ఞానం పంచుకున్నారు. జర్మనీ, న్యూయార్క్, బుడాపెస్ట్, జెనీవా, టెహరాన్, తదితర దేశాలనుంచి ప్రతినిధులు, నిపుణులు దీనికి హాజరయ్యారు. అంతేకాదు. దేశంలోని ప్రముఖ పాత్రికేయులు శ్రీయుతులు ఎం. చలపతిరావు, ప్రొఫ్ చోప్రా, కుష్వంత్‌సింగ్, ప్రసిద్ధ ప్రచురణకర్తలు శ్రీయుతులు ఎం. ఎస్. రావు, వేదా నందశిష్ట్‌కర్, ఒ. పి. మాయి, రూసీ, జాసాపారేవాలా, దీనానాథ్ మల్హోత్రా గోష్ఠిలో పాల్గొన్నారు.

మన దేశంలోని ప్రాంతీయ భాషల రచయితలు ఇరవై అయిదు-ముప్పైమంది కలుసుకుని, కొన్నిట్ల ఒకేచోట కలసి బసచేసి, పరస్పర భావాలు, అనుభవాలు పంచుకోవడం ప్రధానాశయంగా బుక్ ట్రస్టు ఇంతవరకు బెంగుళూరు, మద్రాసు, పూనా లలో నాలుగుసార్లు రచయితల సమావేశాలు నడిపింది. ఈ సమావేశాలకు దాదాపు యాభైమందికి పైగా కన్యాకుమారినుంచి కాశ్మీరువరకు అనేక భాషల రచయితలు, కవులు, పండితులు, ప్రాతిశేయులు వచ్చారు. మార్చి 26వ తారీఖునుంచి 31 వరకు వీరంతా తిరిగి ఢిల్లీలో కలుసుకున్నారు. ఈ "జాతీయ రచయితల" సమావేశం పుస్తక ప్రదర్శనకు అనుబంధంగా ఏర్పాటయింది. సమకాలిక సాహిత్యరంగంలోని వివిధాంశాలు, సముచిత రచనా రీతులు, విప్లవరచనలు, పాఠకుల్లో కలయిక ఈ విధంగా అనేక రసవత్తరమైన అంశాలు ఈ గోష్ఠిలో చర్చింపబడ్డాయి.

ఇదే సమయంలో దేశంమొత్తంమీద "బుక్ వీక్" (పుస్తకవారం) ఆచరణలోనికి జరిగింది. అంటే మార్చి 18 వ తారీఖునుంచి 24 వ తారీఖువరకు దేశంలోని పలుమూలల ప్రజలలో పుస్తక పఠనాసక్తిని పెంపొందించి, ప్రోత్సహించే ప్రయత్నం జరిగింది. ఇటువంటి వాతావరణం కలుగజేసేందుకు వివిధ రాష్ట్రాలలోని విద్యాశాఖలవారు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. ఆకాశవాణి పలు విజన్ కేంద్రాలలో ప్రత్యేక ప్రసంగాలు, గోష్ఠుల ద్వారా ప్రచార కార్యక్రమాలు ప్రసారితమైనాయి. ప్రచురణకర్తలు, విక్రేతల సంఘ సమాఖ్య ఈ వారంలో పుస్తకాలు కొనేవారికి పదిశాతం రాయితీ ఇచ్చింది.

పుస్తక ప్రదర్శనకు వచ్చే ప్రజలు భారతీయ సంస్కృతి బొన్నత్యాన్ని, అపురూప రీతుల్ని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు చూసి ఆనందించే ఏర్పాటు కూడా జరిగింది. అంతరాలయ భ్రాంతి గడించిన బిస్మిల్లాఖాన్ వున్నాయి. వేదాంతం సత్యనారాయణ శర్మ కూచిపూడి నృత్యం. అహ్మద్ అలీఖాన్ సరోద్ వాద్యంవగైరా ప్రత్యేకంగా ఏర్పాటైన కొన్ని కార్యక్రమాలు. అంతేకాదు. అంతర్జాతీయ దారా బలికల సంగీత సదస్సు కౌశలం ప్రేక్షకులను ముగ్ధులను చేశాయి.

జీవితం కథలతో అవసరాలతోపాటు ఉత్తమ సాహిత్యాన్ని ఉన్నంతలో వాటగు డబ్బులు పెట్టి కొని తదిపే అభిరుచి, ఆసందించే అలవాటు ప్రజలలో ఏ కొంత కలుగగలిగినా ఈ ప్రపంచ పుస్తక ప్రదర్శన ఆశయం సఫలమైందనే భావించవచ్చు.

నాంఫెన్ పరిసరాలలో కమ్యూనిస్టు గెరిల్లాలతో భీషణ సమరం

కంబోడియా సైన్యం ఎదురుదాడులు

నాంఫెన్, మార్చి 27— కంబోడియా రాజధాని నాంఫెన్ పరిసరాలలో రక్షణ దుర్గాలపైపుగా చొచ్చుకు వస్తున్న కమ్యూనిస్టు గెరిల్లా దళాలపై ప్రభుత్వ సేనలు శతఘ్నులతో కాల్పులు ప్రారంభించినప్పుడు రాజధాని నగరమంతా భారీ కాల్పుల ధ్వనితో మార్మోగిపోయింది.

రాజధానిలోకి చొరబడబోతున్న ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం కమ్యూనిస్టు, గెరిల్లా సేనలను అడ్డుకుందుకు ఏ మిది కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వ సేనలు భారీఎత్తున ఫిరంగులు ప్రేల్చాయి.

నగరానికి పశ్చిమంగావున్న దామాపాంగ్ కొండవద్ద కమ్యూనిస్టు దళాలు భారీ దాడులు జరపగా అనేకమంది కంబోడియా సైనికులు గాయపడినట్టు అధికారులు ప్రకటించారు.

ఇండియా- థాయ్‌లాండ్ వాణిజ్యం సంబంధాలు

శ్రీ గిరి పర్యటన సందర్భంగా చర్చలు సంభవమట

బాంకాక్ మార్చి 27—భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి థాయ్‌లాండ్ పర్యటన సందర్భంగా ఆయన పెంచి పెంచుతున్న భారత విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ సురేంద్ర పాల్ సింగ్ ఇండియా-థాయ్‌లాండ్ దేశాల మధ్య వాణిజ్య సంబంధాల గురించి థాయ్ నాయకులతో చర్చలు జరపగలరని తెలుస్తున్నది.

కడచిన అయిదేండ్లలో ఇండియానుంచి థాయ్‌లాండ్ అనేక కోట్ల రూపాయల పైచిలుకు కిమ్మతుగల సరుకులు ఏటా దిగుమతి చేసుకుంది. పోతే థాయ్‌లాండ్‌నుంచి ఇండియాకు ఎగుమతైన సరకుల విలువ డు 26 కోట్లు.

థాయ్‌లాండ్‌నుంచి దిగుమతులు ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నందున ఇండియా వాణిజ్యంలో లోటు ఏర్పడుతూ వచ్చింది.

'ఇజ్రాయెల్ పై యుద్ధం అనివార్యం'

సాదత్ పునరుద్ఘాటన

కయిరో, మార్చి 27— ఇజ్రాయెల్‌పై యుద్ధానికి సిద్ధపడక తప్పదన్న తన విశ్వాసాన్ని "తిరుగులేనిది". తాము అందుకు ప్రయత్నాలు "ఎలాంటంగా, ఓపికతో" చేసుకుంటున్నట్లు ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ ప్రకటించాడు.

"త్యాగాలలో నిమిత్తంలేకుండా మేము యుద్ధరంగంలో ప్రవేశించగలం" అన్నారాయన.

"చాలా గడుగోజులలో మేము వున్నాం. చాలా తలనిడుసుకల శత్రువు మమ్మల్ని ఎదుర్కొంటున్నాడు. శత్రువుకు అమెరికానుంచి అక్షరకాల సహాయం అందుతున్నది" అని సాదత్ అన్నారు.

వాషింగ్టన్‌లో ప్రదర్శన

వాషింగ్టన్, మార్చి 27—ప్రెసిడెంట్ నిక్సన్ ప్రకటించిన "కటుంబం సహాయక పథకం" పేద తల్లిదండ్రులకు, వారి ఆధారపడిన పిల్లలకు పాకడానికి బాలిబాలని పథకమని తరచన తెలుపుతూ వేలాదిమంది స్కూలు పిల్లలు, వారి తల్లిదండ్రులు నిన్న వాషింగ్టన్‌లో ప్రదర్శన జరిపారు.

"మా దాగోగులు పట్టించుకోని నిక్సన్" అన్న నినాదాలతో అట్టలు వీరు చేతపట్టుకున్నారు.

ముఖ్యమంత్రి సమాధానం

(1 వ పేజీ తరువాయి)

వల్లగా స్థానికులను నియమించడం మంచిదని ప్రభుత్వానికి తాను గట్టిగా చెప్పానన్నారు. అయితే, అందుకు ఇంకా అంగీకరించ లేదన్నారు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికిగాను, పరిశ్రమల ఏర్పాటును వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేయాలని నిర్ణయించి, అది అమలు జరుపుతున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

పంటల భీమా పథకం

పంటల భీమా పథకం విషయం గురించి చెబుతూ, ఆ విషయంలో అవసరమైన చట్టాన్ని చేయవలసిందని కేంద్రాన్ని కోరినట్టు శ్రీ నరసింహారావు చెప్పారు.

బియ్యందొంగ రవాణా

ఇతరరాష్ట్రాలకు బియ్యం దొంగ రవాణా విషయంపై వచ్చిన ఫిర్యాదులను గురించి ప్రస్తావించి, సెప్టెంబరులో తాను పదవి స్వీకరించిన తరువాత, బియ్యం ఎగుమతులను నిషేధించడం జరిగిందని. రాష్ట్రంలో ఉపయోగించని బియ్యం రకాలను మాత్రం ఎగుమతికి అనుమతిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు, సెప్టెంబరుకు పూర్వం ఎమి జరిగిందో తనకు తెలియదన్నాడు, బియ్యం దొంగ రవాణాపై గట్టి నిఘా ఏర్పాటుచేయాలన్నది ప్రభుత్వం ఉద్దేశం అన్నారు.

ముల్కీ నిబంధనలు

ముల్కీ నిబంధనలపై హైకోర్టు ఫుల్ బెంచి ఇచ్చిన తీర్పు ఫలితంగా తలెత్తిన సమస్యలను గురించి మాట్లాడుతూ, ముల్కీ నిబంధనలను మరి అయిదు సంవత్సరాల పాటు పొడిగించవలసిందని 1969 లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిన విషయం ఆయన సభవారికి గుర్తుచేశారు. అందుకు అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించాలని కూడా కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆ విధానం నుంచి పైదొంగేదిలేదని ముఖ్యమంత్రి అన్నారు.

అయితే, హైకోర్టు తీర్పులవల్ల తలెత్తిన ఇబ్బందులను తొలగించవలసి వుందన్నారు. ఆ మార్గంలో ప్రభుత్వం ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకొన్నదని. ఉద్యోగాలలో చేర్చుకొనే అధికారం కలెక్టర్లకు ఇవ్వడం ద్వారా ఉద్యోగాలలో చేర్చుకోవడం వికేంద్రీకరణ చేయడమే ఆ నిర్ణయం అని ఆయన చెప్పారు. సర్వీసుల ప్రాంతీయీకరణ సమస్య కూడా పరిశీలనలో వున్నదని ఆయన అన్నారు. వాస్తవానికి, ఈ విషయం గురించి ఫిబ్రవరి 24 వ తేదీన జరిగిన క్యాబినెట్ సమావేశంలో వివరంగా చర్చించి, కొన్ని ప్రతిపాదనలను రూపొందించినట్లు ఆయన తెలియజేశారు. అయితే తుదినిర్ణయం చేయకముందు ఉద్యోగుల సంఘాల ప్రతినిధులతో సంప్రతించడం మంచిదని భావించడం జరిగిందన్నారు. కాని, వారు భిన్నాభిప్రాయాలను వ్యక్తంచేశారు. అందువల్ల వారి అభిప్రాయాలను సమన్వయపరచని, ఒక నిర్ణయం చేయాలని తలపెట్టాం. ఇదిలావుండగా, తెలంగాణా, ఆంధ్ర అన్న ప్రాతిపదికపై పర్యోగుల ప్రాంతీయీకరణకు బదులు ప్రాంతీయ ప్రాతిపదిక నిర్ధారించి, నియామక విధానాన్ని క్రమబద్ధంచేసే విధంగా చేపడతం రాజ్యాంగబద్ధమని, చెబుతుందని కేంద్రం సూచించింది. ముల్కీ నిబంధనలను రద్దుచేయడానికి రాజ్యాంగాన్ని సవరించే సమస్యను గురించి కూడా కేంద్రం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి వెల్లడించారు.

"పాకిస్తాన్‌కు ముస్లిమేతరులకు వ్యతిరేకంగా కొన్ని ప్రకటనలు తాను చేశానని మజీద్ సభ్యులు చేసిన ఆరోపణలను ప్రస్తావించి, వక్రీకరణలు ఖండిస్తూ లిగడే ప్రకటించిన విషయం ఆయన గుర్తుచేశారు. 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో, ఇంతవరకు అనుచిత ప్రకటన ఎన్నడూ చేయలేదనిచెప్పి, "అసాధారణ పరిస్థితులను మరచిపోయి, ఇప్పుడు మామూలు పరిస్థితులు ఏర్పాటు చేసుకొందామని ముఖ్యమంత్రి అన్నారు.

కాని, పబ్లిక్ సభ్యుడు శ్రీ ఒవాసి ఆయన ప్రసంగానికి అంతరాయం కలిగించగా, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వెల్లడించడం మందికికానందున, ప్రత్యేకంగా ఒక పార్టీ కార్యకలాపాల విషయాలను స్పీకర్ ముందుంచడానికి తాను సిద్ధంగా వున్నానని శ్రీ నరసింహారావు అన్నారు.

అప్పటికీ శ్రీ ఒవాసి ఆటంకం కలిగించడం కొనసాగిస్తూ ఉండగా. "ఎన్నికల సందర్భంలో జరిగిన అక్రమాలను ముఖ్యమంత్రిగా మీరిందించే హక్కు నాకులేదు. హైదరాబాద్ నగరంలోని ప్రజలకు విద్యుత్సరాహం కలిగించడానికి నేను సిద్ధంగా లేను. వారి నైతిక శక్తిని నేను విలబెట్టవలసి ఉంది" అని ముఖ్యమంత్రి సమాధానంగా చెప్పారు.

ఎన్నికల సందర్భంలో వంచిపెట్టినకొన్ని కరపత్రాల విషయం ప్రస్తావించి, దేశద్రోహులందరిని, వారు ఎ మతానికి చెందినప్పటికీ గట్టిగా అణచివేయడం జరుగుతుందని శ్రీ నరసింహారావు అన్నారు.

అంతకుముందు కమ్యూనిస్టుపక్ష సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ చర్చను ముగిస్తూ భూసంస్కరణల అమలులో ఎంతో జాప్యం జరుగుతున్నదని ఫిర్యాదు చేశారు.

భూ సంస్కరణలు అమలు జరుగుతాయన్న భయంతో పలువురు భూస్వాములు తమ భూములను అమ్ముకొంటున్నారని, భూ పరిమితి నిర్ణయానికి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలని తలపెట్టినందు, భార్యాభర్తలు విడాకులు ఇచ్చుకొన్న సంఘటనలు ఉన్నాయని ఆయన అన్నారు. అందుకు ఉదాహరణగా, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఒక పార్లమెంటు సభ్యుడు, ఇరువురి పేర తన భూములను వ్రాయడానికి ఇటీవల 24 వేల రూపాయల విలువగల సొంపులను కొన్నారని ఆయన చెప్పారు. భూ సంస్కరణ అమలు విషయంలో ప్రభుత్వం ఉద్దేశం గురించి గవర్నరు ప్రసంగంలో నిర్దిష్టంగా ప్రస్తావించనందుకు శ్రీ సత్యనారాయణ విచారం వ్యక్తం చేశారు.

ఇందువల్ల ప్రజలు, ప్రత్యేకించి విద్యావంతులైన యువకులు నిస్పృహతో హింసాత్మకతకు దిగుతున్నందున, కాంగ్రెసుకు వేసిన ఓట్లు అన్నీ బుల్లెట్లుగా అయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

నల్గొండ, మార్చి 27— ఇక్కడి నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రధానోపన్యాసకులు, అధ్యాపకులు నిబ్బంది, విద్యార్థులు జాతీయ రక్షణనిధికి 1500 రూపాయలు సేకరించి విరాళంగా పంపారు.

శ్రీ ఇస్మాయిల్‌పై హక్కుల తీర్మానం

స్పీకర్ నిర్ణయం వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27— ప్రదేశ్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ క్రిందటి నెలలో చేసినట్లు చెబుతున్న కొన్ని ఆరోపణల దృష్ట్యా శ్రీ పి. వి. కె. రావు దాఖలుచేసిన హక్కుల తీర్మాన ప్రతిపాదనకు అనుమతించే విషయమై తన నిర్ణయాన్ని ప్రకటించడాన్ని వెడు స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి వాయిదా వేశారు.

మంత్రుల పర్యటన జరిపినప్పుడు ప్రజలను కలుసుకొనడాన్ని అనుమతించబోమని శ్రీ ఇస్మాయిల్ ప్రకటించినట్లుగా శ్రీ రావు ఆరోపించాడు. శ్రీ ఇస్మాయిల్ ప్రకటన ఎం. ఎల్. ఎ.ల హక్కులకు మాత్రమే కాక సభాహక్కులకు కూడా భంగకరమైనదని శ్రీ రావు వాదించారు.

శ్రీ ఇస్మాయిల్ ఏ సందర్భంలో అట్టి ప్రకటన చేయడం జరిగిందో ముఖ్యమంత్రి వివరించారు.

కాంగ్రెసు అధికార అధ్యక్షులకు వ్యతిరేకంగా ఇండిపెండెంట్లుగా పోటీచేసినవారు తాము కూడా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి విధేయులేనని చెప్పుకొంటున్నందువల్ల ప్రజలలో కలిగిన గందరగోళాన్ని తొలగించే దృష్టితో శ్రీ ఇస్మాయిల్ ఆ విధమైన ప్రకటన చేసినట్టు ముఖ్యమంత్రి స్పష్టీకరించారు.

అసెంబ్లీలో ఛలోక్తులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27— అసెంబ్లీలో నేడు వినవచ్చిన కొన్ని ఛలోక్తులు ఇవి:

శ్రీ సి. వి. కె. రావు: నేను మంత్రికి సమాదారం సప్లయి చేయగలను.

స్పీకర్ శ్రీ రంగారెడ్డి: మీరు ప్రభుత్వ పక్షంలో వుండి వున్నట్లయితే నేను సంతోషించి వుండేవాణ్ణి.

శ్రీ సి. వి. కె. రావు: కాని, నేను అందుకు సంతోషపడను.

శ్రీ పి. వి. కె. రావు నుద్దేశించి ముఖ్యమంత్రి: మన ఇద్దరి జాతకాలు ఒకరికొకరికి బాగా తెలుసు. మన ఇద్దరి జాతకాలు ప్రజలకు బాగా తెలుసు.

శ్రీ రామ్‌రెడ్డి (పరిగి):— మీరు కూడా ఇందిరాగాంధి బొమ్మ పెట్టుకుని ప్రచారం చేశారుగదా! (శ్రీమతి ఈశ్వరీబాయ్ నుద్దేశించి).

శ్రీమతి ఈశ్వరీబాయ్: అవును. అవి చెబుతున్న మాటలివి, అవి మనుషులని చెప్పుకొనేవాళ్ళు చేస్తున్న తప్పుడు పనులివి అన్న విషయాలు వివరించడానికి.

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నేడు వినవచ్చిన కొన్ని ఛలోక్తులు ఇవి:

శ్రీ పి. భుజంగరావు: స్వతంత్రం వచ్చిన తర్వాత, ఈ ప్రభుత్వం రాయలసీమలో మూడు అంగుళాల రైలుమార్గం కూడా వేయలేదు.

శ్రీ పై. వి. కృష్ణారావు: ప్రపంచం బ్యాంకు ఋణం అడగాలే స్తనంలాగా కనిపిస్తున్నది.

ఇబ్రహీంపట్నం వద్ద థర్మల్ విద్యుత్ కేంద్రం

నిర్మాణం ప్రభుత్వం పరిశీలనలో వున్నట్టు శాసనమండలిలో మంత్రి ప్రకటన

వ్యవసాయరంగంలో విద్యుచ్ఛక్తి రేట్ల పెంపుదల సూచనపట్ల సభ్యుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27— హైదరాబాద్-విజయవాడ రోడ్డుపై, ఇబ్రహీంపట్నం వద్ద థర్మల్ విద్యుచ్ఛక్తి కర్మాగారం నిర్మించే ప్రతిపాదన ఒకటి ప్రభుత్వం పరిశీలనలో వున్నదని విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీమతి జయప్రద నేడు శాసనమండలిలో తెలియజేశారు.

శ్రీ పై. వి. కృష్ణారావు ప్రశ్నకు సమాధానంగా మంత్రి పై విధంగా చెప్పారు. మొదటి దశలో 200 మెగావాట్ల విద్యుదుత్పత్తి 60 కోట్ల రూపాయలు ఖర్చ

"కేంద్రం ఎక్సైజ్‌లో రాష్ట్రానికి ఎక్కువ వాటా"

అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చలో అన్ని పక్షాల సభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 27—

సెంట్రల్ ఎక్సైజు నుంచి రాష్ట్రానికి ఎక్కువ వాటా రావాలని నేడు రాష్ట్ర శాసనసభలో బడ్జెట్టుపై చర్చ జరిగినప్పుడు అన్ని పక్షాల సభ్యులు వాదించారు.

స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి రూలింగ్ ఇచ్చిన తరువాత, ఆర్థిక మంత్రి శ్రీ ఎ. జగజీవనరావు 1972-73 సంవత్సరానికి 1,39,94,95,000 రూపాయల బడ్జెట్టును (ఓట్ ఆన్ అకౌంట్) ప్రతిపాదించారు.

బడ్జెట్ ఆమోదానికి ఆర్థిక మంత్రి తీర్మానం ప్రతిపాదించిన తరువాత బడ్జెట్టుపై సాధారణ చర్చ ప్రారంభమౌతుందని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ఆర్థికమంత్రి ప్రతిపాదించిన తీర్మానంపైనే చర్చ ప్రారంభంకావాలని, లోగడ సంవత్సరాలలో అటువంటి తీర్మానంలేకుండానే చర్చ జరిగేదని శ్రీ సి. వి. కె రావు తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై శ్రీ రంగారెడ్డి రూలింగ్ ఇచ్చారు.

కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ వేముల పల్లి శ్రీకృష్ణ చర్చను ప్రారంభిస్తూ, దేశంలో వసూలు అవుతున్న సెంట్రల్ ఎక్సైజులో, పొగాకు ఎగుమతులు ఎక్కువ కావడంగా, 50 శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే వసూలు అవుతున్నదని. అందువల్ల, ఎక్సైజు ఆదాయంలో ఎక్కువ వాటా రావాలని కేంద్రాన్ని అడిగే హక్కు రాష్ట్రానికి వుందని చెప్పారు.

తొలుతగా గుత్త వాణిజ్యవర్గాల దూస్కాముల ప్రయోజనాలపైన గట చర్యలు తీసుకోవడి అధికార పార్టి వాగ్దానం చేసిన అభివృద్ధికర సంస్కరణలను అమలుజరపలేదని ఆయన అన్నారు.

"మాటలు చూస్తే కోటలు దాటుతున్నాయి. కాస్త్రుమాత్రం గడపలు దాటడం లేదు" అని ఆయన అన్నారు.

ఓవర్ డ్రాఫ్టులోను, లోటు బడ్జెట్టులోను మునుమౌత్తున్న అధికారపార్టీ తమసమస్యను పరిష్కరించగలదని ప్రజలు ఎలా నమ్ముతారని శ్రీ శ్రీకృష్ణ ఆశ్చర్యం ప్రకటించారు.

ప్రభుత్వం వ్యవసాయ ఆదాయపు పన్నును విధించాలని శ్రీ కృష్ణ చెప్పారు.

పొదుపు చర్యలను గురించి ప్రభుత్వం మాట్లాడేముందు, నాగార్జునసాగర్, పోచంపాడు, రోడ్డు రవాణా సంస్థలలో జరుగుతున్న దుబారాను తొలుత అరికట్టాలని ఆయన చెప్పారు.

పోలవరం ప్రాజెక్టు

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎం. ఆర్ అప్పారావు మాటాడుతూ, గోదావరిపై పోలవరం ప్రాజెక్టును త్వరలో ప్రారంభించాలని గట్టిగా వాదించారు.

కొత్త ప్రాంతాలకు అభివృద్ధి మండలి ఏర్పాటుచేస్తామని మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇచ్చిన హామీని అమలు జరపాలని ఆయన కోరారు.

వరంగల్, గుంటూరులవద్దవున్న పోలు గ్రామ్యుయేట్స్ కేంద్రాలను విశ్వవిద్యాలయాలుగా మార్చాలని శ్రీ అప్పారావు కోరారు.

అనంతపురంలో మంచినీటి కొరత

కాంగ్రెసు సభ్యుడు శ్రీ అనంత వెంకటరెడ్డి మాట్లాడుతూ, అనంతపురంలో మంచినీటి కొరత తీవ్రంగావుందని ఫిర్యాదుచేసి, సహాయక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

గుంతకల్లు ప్రాంతంలో మంచినీటికొరత వున్నదని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ డి. వెంకటరెడ్డికూడా ఫిర్యాదుచేశారు.

"బంజర్లు పంచాలి"

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. నరసింహారావయ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో బంజరుభూములను హరిజనులకు త్వరగా పంచిపెట్టాలని కోరారు.

గత 25 సంవత్సరాలుగా హరిజనోద్ధరణ గురించి పెద్దగా చెబుతున్నప్పటికీ, గ్రామాధికారిగా హరిజనుని నియమించలేదని ఆయన ఫిర్యాదు చేశారు.

"రక్షణ నిధి వసూళ్ళలో అక్రమాలు"

రక్షణనిధి వసూళ్ళలో అనేక అక్రమాలు జరిగినట్టు సంపూర్ణ తెలంగాణా ప్రజా సమితి సభ్యురాలు శ్రీమతి జె. ఈశ్వరీబాయి ఆరోపించారు.

ఆంధ్ర బ్యాంకు ఉద్యోగుల ఆందోళనను పరిష్కరించడానికి ప్రభుత్వం తొక్కిసలాడి గించుకోవాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి. రామేశ్వర్ కోరారు.

నేటికి సభ వాయిదా పడింది.

ఆడిటర్ జనరల్‌గా శ్రీ బక్షీ ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, మార్చి 26— భారత ఆడిటర్ జనరల్‌గా ఆర్థిక మంత్రిత్వశాఖలో బ్యాంకింగ్ విభాగం కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ ఎ. బక్షీ నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఉత్సవంలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆయనకు ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ ఉత్సవానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కేంద్ర మంత్రులు హాజరైనారు.

నాల్గు విమానాశ్రయాల నిర్వహణ బాధ్యత

చట్టబద్ధమైన సంస్థకు అప్పగింత

బొంబాయి, మార్చి 26 — బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, మద్రాసు విమానాశ్రయాల నిర్వహణ, మేనేజిమెంట్సు అంతర్జాతీయ విమానాశ్రయాల సంస్థకు అప్పగించడానికి పార్లమెంటు చట్టం చేస్తుంది.

అటు తరువాతనే ఆ విమానాశ్రయాల నిర్వహణ మేనేజిమెంట్ ఆ చట్టబద్ధమైన సంస్థకు అప్పగిస్తారు.

పీకింగ్‌లో భూకంపం

బెల్‌గ్రేడ్, మార్చి 26 — పీకింగ్‌లో గత రాత్రి భూమి కంపించినట్టు యుగోస్లావియా వార్తా సంస్థ "టాంజగ్" నేడు తెలియ చేసింది. ఈ భూకంపంవల్ల పీకింగ్‌కు సమీపం వాటిల్లినట్టుకూడా ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

రాయలసీమ జిల్లాలలో బస్సురూట్ల జాతీయకరణ

రోడ్డురవాణాసంస్థపథకాన్ని రూపొందించినట్టు చైర్మన్ శ్రీ కమాలుద్దీన్ అహమ్మద్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 27—

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఎనిమిది సంవత్సరాల విరామం తరువాత రాష్ట్రంలో పెద్ద ఎత్తున బస్సు రూట్ల జాతీయకరణకు పథకాన్ని రూపొందించినట్టు ఆ సంస్థ చైర్మన్ శ్రీ కమాలుద్దీన్ అహమ్మద్ చెప్పారు.

రాయలసీమలో నిజామాబాదు, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాలలోని 120 రూట్లను రోడ్డు రవాణాసంస్థ స్వాధీనం చేసుకొనడానికి సంకల్పించినదని, ఇందుకు 315 బస్సులు అవసరమని. మూడుకోట్ల రూపాయలు ఇస్తుకాలదని శ్రీ కమాలుద్దీన్ చెప్పడించారు.

ఆయన నేటిసాయంత్రం పత్రికలవారితో మాట్లాడుతూ ఈ సంస్థ కార్యకలాపాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరింపచేయడానికి పథకాలను సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. ప్రాంతాల వారిగా జాతీయకరణకు బదులు రూట్ల జాతీయకరణను చేపట్టాలని రోడ్డు రవాణా సంస్థ యోచిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో కార్పొరేషన్ అభివృద్ధిని గురించి శ్రీ కమాలుద్దీన్ వివరించారు.

జిల్లాలలో 37 కొత్త రూట్లు

జిల్లాలలో రోడ్డు రవాణాసంస్థ ఈఏడాది కొత్తగా37రూట్లలో బస్సులను ప్రవేశపెటినదని, ఎనిమిది ఆంధ్ర రాష్ట్ర రూట్లను నడుపుతున్నదని ఆయన అన్నారు.

నగరంలో అదనంగా తొమ్మిది రూట్లలో 58 కొత్త బస్సులను ప్రవేశపెట్టినట్టు ఆయన చెప్పారు. జిల్లాలలో అదనంగా 71 కొత్త బస్సులను ఈ సంస్థ ప్రవేశపెట్టింది.

జిల్లాలలో 1670 బస్సులు, ఇంటనగరాలలో 386 బస్సులు నడుపుతున్నట్టు శ్రీ కమాలుద్దీన్ చెప్పడించారు.

రోడ్డురవాణా సంస్థ బస్సులను పెంచడం ఆదాయం పెరగడం జరిగినప్పటికి 1971-72లో సంస్థకు 11 లక్షల నష్టం వచ్చినట్టు ఆయన చెప్పారు. దీనికి కారణం బస్సుల విడి భాగాల ధరలు విపరీతంగా పెరగడమని ఆయనఅన్నారు. అంతేకాకుండా మోటారు వాహనాల పన్నుపై సర్చార్జిని 15 శాతం పెంచడంవల్ల వ్యయం దాదాపు 45 లక్షల రూపాయలు పెరిగిందని శ్రీ కమాలుద్దీన్ చెప్పారు.

సంవత్సరాంతానికి దక్షిణ మధ్య రైల్వే మొత్తం ఆదాయం

96 కోట్లమేరకు వుండగలదని జనరల్ మేనేజర్ శ్రీలీప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27—దక్షిణ మధ్య రైల్వే ఆదాయం ఈ సంవత్సరాంతానికి 96 కోట్లకు చేరగలదని జనరల్ మేనేజరు శ్రీ ఎం. టి. లీ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

మామూలుగా మిగులు వుంటే దక్షిణ మధ్య రైల్వేకు 1970-71 లో 87.25 కోట్ల మేరకు ఆదాయం వచ్చిందని కాగా వాల్లు కోట్ల లాభమని ఆయన అన్నారు.

డివిడెండ్‌తోసహా అన్ని ఖర్చులను తీసివేయగా ఈ ఆర్థిక సంవత్సరాంతానికి దక్షిణ మధ్య రైల్వేకు అయిదుకోట్ల రూపాయల మేరకు లాభం వుండగలదని శ్రీ లీ తెలియజేశారు.

గుడ్స్‌రైళ్ళవల్ల కడచిన ఏడాది 54 కోట్ల ఆదాయం లభించగా, ఈ ఏడాది అది 60 కోట్లకు పెరిగినదని ఆయన అన్నారు. దీనికి కారణం సరకు రవాణా పెరగడమేనని శ్రీ లీ తెలియజేశారు.

ఈ ఏడాది సరకు రవాణా కడచిన ఏడాదికంటె పెరగాలదని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. 1970-71 లో 113 లక్షల టన్నుల సరకు రవాణాకాగా ఈ ఏడాది అది 118 లక్షల టన్నులకు పెరిగింది.

1971 డిసెంబరి నుంచి 1972 ఫిబ్రవరి మధ్యకాలంలో రైల్వేలు 27,388క్వింటాళ్ళ రవాణా చేసినట్టు, ఇది కడచిన ఏడాది అదే కాలంలో రవాణా కంటె 87 శాతం ఎక్కువని శ్రీ ఎం. టి. లీ తెలియజేశారు.

కాటరింగ్‌వల్ల ఈ సంవత్సరాంతానికి 2.1 లక్షల మేరకు లాభం రాగలదని ఆయన అన్నారు. 18 కాటరింగ్ కేంద్రాలలో అమ్మకాలు 1966-67 లో 39 లక్షల రూపాయల మేరకు వుండగా, ఇప్పుడు 69 లక్షల మేరకు పెరిగినట్టు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తెలియజేశారు.

డైనింగ్ కార్ సర్వీసువల్ల 1966-67 లో 2.17 లక్షల నష్టంగా, ఈ ఏడాది 50 వేల రూపాయల మేరకు లాభం రావచ్చునని శ్రీ లీ చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం ఆర్థిక విధానాలు

పారిశ్రామిక వాణిజ్య సంస్థల సమాఖ్య సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 26— పాలకవర్గం రాజకీయ అధికారాలకే తోడుగా ఆర్థిక అధికారాన్ని జత చేయడానికి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే దేశంలో పెట్టుబడి ధనం తగ్గిపోయేలా చేస్తున్నదని అఖిలభారత పారిశ్రామిక, వాణిజ్య సంస్థల సమాఖ్య వార్షిక సమావేశంలో పలువురు సభ్యులు ఆరోపించారు.

గ్రామీణ ప్రాంతాలలో సంపదపై పన్ను, లోటు బడ్జెట్ విధానం లెక్కలలోనికి రాని ధనాన్ని వెలికితీయడానికి సమూలంగా వాణాల చలామణీ రద్దుచేయడం మొదలైన అంశాలపై ఈ సమావేశంలో పలువిధాలైన హెచ్చరికలు చేశారు.

ప్రభుత్వ ఆర్థిక సంస్థలనుంచి తీసుకున్న బుణాలను ఈక్విటీలుగా మార్చడం అభివృద్ధికి అడ్డుగోడగా కలుస్తుందని పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ తరపున సంస్థ చైర్మన్ శ్రీ పి. డి. జన్నా పేర్కొన్నారు.

ఉభయ శాసనసభల సభ్యులతో హౌస్ కమిటీ

హైదరాబాద్, మార్చి 27— అసెంబ్లీ స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి నేడు ఉభయ శాసన సభలనుంచి ఎన్నికైన సభ్యులతో ఒక హౌస్ కమిటీని ఏర్పాటు చేసినట్టు ప్రకటించారు.

ఈ కమిటీలోని సభ్యులు వీరు: ఉప ముఖ్యమంత్రి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి(చైర్మన్) శ్రీయుతులు అప్పన్నదొర, జి. శ్రీరాములు, రామచంద్రరావు కల్యాణి, శ్రీమతి ఎలిజబెత్ ఆనందబాయ్, ఎ. బలరామరెడ్డి, రజబ్ అలీ (వీరు అసెంబ్లీ సభ్యులు) పి. రాజగోపాల నాయుడు, అజీజ్ యూసుప్, డి. ఎస్. రెడ్డి (వీరు కౌన్సిల్ సభ్యులు).

పోచంపాడు ప్రాజెక్టు

1976 నాటికి 2.76 లక్షల ఎకరాల భూమి సాగు

హైదరాబాద్, మార్చి 27—

పోచంపాడు ప్రాజెక్టుద్వారా జూన్ 1976 నాటికి 2.76 లక్షల ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావడం జరుగుతుందని, నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి నేడు శాసనమండలిలో తెలియజేశారు.

శ్రీ అచ్యుతరామరాజు వేసిన ప్రశ్నకు సమాధానంచెబుతూ, ఇంతవరకు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రు. 35 కోట్ల 79 లక్షలు ఖర్చు అయినదని చెప్పారు.

ప్రాజెక్టు నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుంచి రు. 30 కోట్ల ఋణం మంజూరైనదని చెప్పారు.

బి. ఎస్. ఎస్. అధ్యక్ష పదవికి శ్రీ డి. మునిస్వామి రాజీనామా

హైదరాబాద్, మార్చి 26— భారతసేవక సమాజ్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షపదవికి రాష్ట్ర మార్కెటింగ్ మంత్రి శ్రీ డి. మునిస్వామి నేడు రాజీనామా చేశారు. ఇది వెంటనే అమలులోకి వస్తుంది.

సంయుక్త రాష్ట్రంలో తెలంగాణా ప్రజల ఉద్యోగాలకు రక్షణ

రాజ్యాంగ సవరణ అవసరమని కౌన్సిల్‌లో శ్రీ వి. పి. రాఘవాచారి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27— తెలుగు ప్రజలందరు సమైక్య రాష్ట్రంలో వుండి, తెలంగాణావారికి ఉద్యోగ రక్షణ కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చిత్తశుద్ధిగా భావించినట్లయితే రాజ్యాంగంలో 16(3) నిబంధనను సవరించాలని ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ వి. వి రాఘవాచారి శాసన మండలిలో సూచించారు.

గవర్నరు ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపే తీర్మానంపై జరుగుతున్న చర్చలో రోజు చర్చలో పాల్గొన్నసభ్యులు, గవర్నరు తమ ప్రసంగంలో ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య, సమగ్రమైన పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలను ప్రకటించక పోవడం పట్ల తీవ్రనిరసనను తెలియ జేశారు.

ఉద్యోగాల ప్రాంతీయ కరణ సుప్రీం కోర్టులో నిలవనందనే సమ్మెకాం తమకు లేదని శ్రీ రాఘవాచారి అన్నారు.

ఇటీవల జరిగిన ఎన్నికలను ప్రస్తావిస్తూ కాంగ్రెసు, అధికారం, డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెట్టడం జరిగిందని విమర్శించారు.

కాబట్టి ఈ ఎన్నికల విధానాన్ని సవరించవలసిన అవసరం ఎంతైనా వున్నదని ఆయన అన్నారు.

మొన్నటి ఎన్నికలలో పంచాయతీరాజ్ సంస్థలు నిర్వహించిన పాత్ర చాలా ఘోరమైనదిగా వున్నదని, వియోగ్యవ్యూహరచనలు పేర్కు తున్నకొలదీ తున్నదని, ఇది ప్రజాస్వామ్యానికి దెబ్బతగిలే విధంగా వుంటున్నదని కాబట్టి వెంటనే పంచాయతీ రాజ్ వ్యవస్థను రద్దుచేయాలని శ్రీ రాఘవాచారి కోరారు.

విరుద్యోగం, ధరల పెరుగుదల సమస్యవల్ల విద్యావంతులైన విరుద్యోగులలో విస్పృహ పెరిగి, ప్రజాస్వామ్య పునాదులే కదిలే ప్రమాదం వున్నదని హెచ్చరించారు.

విరుద్యోగ సమస్య నివారణకు, నిత్యావసర వస్తువుల అమ్మకాన్ని ప్రభుత్వమే చేపట్టాలని సూచించారు, అందువల్ల ధరల పెరుగుదల అరికటవచ్చునని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ వై. వి. కృష్ణారావు చర్చను ముగిస్తూ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు.

అన్ని వర్గాలవారికి ప్రాతినిధ్యం కల్పించేందుకు "దమాషా ఓటింగ్ పద్ధతి" ప్రవేశపెట్టాలని శ్రీ కృష్ణారావు కోరారు.

వ్యవసాయోత్పత్తులలో పెరుగుదలరేటు స్థంభించిపోవడం, కాంతధ్రవరిలో లేక పోవడం మొదలైన అంశాలను చర్చకు ప్రస్తావించవలసిందుకు శ్రీ కృష్ణారావు తీవ్రంగా విమర్శించారు.

మొత్తం కేంద్ర పెట్టుబడులలో మన రాష్ట్రానికి మూడు శాతం కూడా దక్కడం లేదని. కేంద్ర ప్రాజెక్టులను రాష్ట్రానికి రప్పించుకొనడంలో ప్రభుత్వం తనచేతకాని తనాన్ని కనపరచుకుంటున్నదని శ్రీ వై. వి కృష్ణారావు విమర్శించారు.

ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ కె కోటేశ్వరరావు చర్చలో పాల్గొంటూ విశాఖపట్నం మినహాయిస్తే కొత్త ప్రాంతాలలో ఒక్క పరిశ్రమ కూడా స్థాపించలేదని విమర్శించారు. "ప్రత్యేక ఆంధ్ర" వినాదం వచ్చేప్రమాదం వుందని హెచ్చరించారు.

కేంద్ర పరిశ్రమలలో సాధికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని అన్నారు.

ప్రైవేటు కళాశాలలను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. శ్రీ పి. భుజంగరావు ప్రసంగిస్తూ, రాయలసీమలో పారిశ్రామికాభివృద్ధి జరుగాలని అన్నారు.

కరువు నియంత్రణ, డబ్బు దుర్వినియోగం విపరీతంగా జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు.

ఒక్క కడప జిల్లాలోనే ఒకఅధికారి పంచాన్ని పోస్టుచేసి, రెండు-మూడు రూపాయలు తీసుకున్న సంఘటనవుందని తెలియజేశారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. ఎల్ మహేంద్ర ప్రసంగిస్తూ జాతీయరక్షణనిధి వసూలుకు ముఖ్యమంత్రి సంకల్పంలో వెనకటి టిక్కెట్లపై క్రమసంఖ్యలేదు. అక్రమంగా వసూలుచేయడానికి అవకాశం కల్పించబడింది. వసూలైన డబ్బును ఎన్నికలకు ఖర్చు పెట్టడం జరిగింది" అని ఆరోపించారు.

చర్చలో శ్రీయుతులు ఎస్. రామకృష్ణయ్య, జి. రామిరెడ్డి, జి. వాణిభూషణం జూపూడి యజ్ఞనారాయణ, మన్నవ గిరిధరరావు పాల్గొన్నారు

నాలుగు రోజుల చర్చకు ముఖ్యమంత్రి రేపు సమాధానం ఇస్తారు.

"భూసంస్కరణల అమలుకు సత్వర చర్యలు గైకొనాలి"

కాంగ్రెసుపారీ రాష్ట్ర శాఖలకు ఎ. ఐ. సి. సి. కార్యదర్శి డాక్టర్ ఎస్. డి. శర్మ ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 26—

భూసంస్కరణలకు ఇప్పుడు అత్యంత ప్రాధాన్యం కలదని. అందువల్ల వీటి అమలుకు సత్వరచర్యలు గైకొనాలని దేశంలోని కాంగ్రెసు శాఖ లన్నింటికి ఆలిండియా కాంగ్రెసు కమిటీ కోరింది.

ఆలిండియ కాంగ్రెసు కమిటి కార్యదర్శి డాక్టర్ శంకరదయాళ్‌శర్మ వ్రాసిన లేఖలో భూసంస్కరణలను గురించి కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో స్పష్టంగా పేర్కొనడం జరిగిందని, అయితే స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సవరణలు చేసుకొనడానికి రాష్ట్రాలకు స్వేచ్ఛకలదని పేర్కొన్నారు.

సంస్కరణల అమలులో క్రిందటాయి నుంచి ప్రదుత్యానికి సంస్థ సడ్డతు అవసరమని రాష్ట్ర శాఖలకు ఆయన గుర్తుచేశారు.

"భూ సంస్కరణలపై ఉద్దేశించిన శాసనం అమలులో మీ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి" రోడ్డపై విధంగా జిల్లా, గ్రామ స్థాయిల కమిటీలు వుండాలనికూడా డాక్టర్ శర్మ సూచించారు.

1972 ఎన్నికల ప్రణాళిక అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు గైకొన్న చర్యలపురోభివృద్ధిని గురించి ప్రధానికి, కాంగ్రెసు అధ్యక్షునికి ప్రతినెలా ఒకనివేదికలు పంపాలని కూడా డాక్టర్ శర్మ సూచించారు.

దారిద్ర్య నిర్మూలనకు కృతనిశ్చయంతో కృషి చేయ గమిత్రం తగు ప్రభుత్వాలు ఏర్పాటుకు 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రజలు కాంగ్రెసు పార్టికి అధికారమిచ్చారని అయన పేర్కొన్నారు.

కార్మిక వివాదాలపట్ల ప్రభుత్వ విధానం

బి. ఎన్. టి. యు. సి. విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 26—సమ్మెలకు పాల్పడడం అనవసరమనిపించగా, వివాదాలు సకాలంలో న్యాయబద్ధంగా పరిష్కారం కాగలవని కార్మికులను హామీ లభించే మారక పారిశ్రామిక సంబంధాల వివాదాన్ని రూపొందించాలని బి. ఎన్. టి. యు. సి. సూచించింది.

సమ్మెలపై మూడు సంవత్సరాలపాటు మారిటోరియం విధించాలంటూ ప్రధాన మంత్రి, రాష్ట్రపతి చేసిన విజ్ఞప్తులను ప్రస్తావిస్తూ ఆ మహాసభ నేడొక తీర్మానం చేసింది.

సమ్మెలు, లాకౌట్లపై మారిటోరియం విధించాలంటూ కార్మిక వివాదాల పట్ల నిష్పక్షపాతవైఖరిని అవలంబించే కంటె కార్మికుల వివాదాలను సమర్థవంతంగా న్యాయంగా పరిష్కరించగల అటు కాలైఖరిపై ప్రభుత్వం శ్రద్ధ వహించాలని తీర్మానంలో పేర్కొన్నది.

ప్రభుత్వం ఏర్పాటుచేసిన మేధావులసమావేశం

రచయితల, కళాకారుల సభలో నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 26— దేశం మొత్తం నుంచి 60 మంది రచయితలు, కళాకారులు నేడిక్కడ సమావేశమై ప్రభుత్వం [illegible] మేధావుల సభ ఏర్పాటు చేసినందుకు [illegible] తెలియచేశారు.

ప్రభుత్వం రాజకీయంగాను, పరిపాలన స్థాయిలోను మేధావుల రంగంలో జోక్యం చేసుకొంటున్నదని ఆరోపించారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆ సమావేశం వల్ల ప్రయోజనం ఏమి సిద్ధించబోదని చెబుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆ సభను బహిష్కరించడానికి ఎనిమిదిమంది నిశ్చయించారు.

ప్రభుత్వానికి, సమాజానికి సంబంధించి సంబంధపడక కళాకారులు, మేధావుల పాత్ర అన్న అంశంపై నేడు చర్చ జరిగింది.

ఇండో-బంగ్లాదేశ్ వాణిజ్య ఒప్పందం

బుధవారం సంతకాలు

న్యూఢిల్లీ, మార్చి 26— ఇండియా, బంగ్లాదేశ్‌ల మొట్టమొదటి వాణిజ్య ఒప్పందం వచ్చే బుధవారం సంతకాలుచేస్తాయి.

విదేశ వాణిజ్య మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాతో చర్చలకు బంగ్లాదేశ్ వాణిజ్య మంత్రి శ్రీ ఎం. ఆర్. సిద్దికి రేపు ఇక్కడకు వస్తారు.

ఈ చర్చలలో పరిహద్దు వాణిజ్యానికి సంబంధించి ప్రధానంగా పరిశీలించగలరని అనుకుంటున్నారు.

జాతీయ సంస్కృత గ్రంథాలయం

కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో కలదట

న్యూఢిల్లీ, మార్చి 26 — జాతీయ సంస్కృత గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో కలదని కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ డి. పి. యాదవ్ చెప్పారు.

ఢిల్లీలో నేడు ప్రారంభమైన అంతర్జాతీయ సాంస్కృతిక మహాసభలో మాటాడుతూ ఈ విషయం వెల్లడించారు.

ఈ గ్రంథాలయంలో సంస్కృత పండితుల వినియోగానికి అవసరమైన సంస్కృత సాహిత్య గ్రంథాలు ప్రతులు వుండగలవని ఆయన పేర్కొన్నారు.

ముస్లింలీగ్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్

మద్రాసు, మార్చి 26— భారత ముస్లిం లీగ్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ నేడు ప్రభుత్వం అస్వస్థత చేరాడు.

ఆయన కన్నుడి నుంచి అస్వస్థతగా వున్నట్లు ముస్లింలీగ్ వర్గాలవారు చెప్పారు.

ది ఆంధ్ర బ్యాంకి లిమిటెడ్

వర్క్‌మన్ స్టాఫ్ చట్టవిరుద్ధమైన సమ్మె కొనసాగిస్తున్నారు

మా బ్యాంకికిగల బ్రాంచీలలో పెక్కుచోట్ల వర్క్‌మన్ స్టాఫ్‌లో ఒకవర్గం చట్ట విరుద్ధమైన పనులు చేస్తున్నందువల్ల గౌరవనీయులైన బ్యాంకి ఖాతాదారులు పూర్తి బ్యాంకింగ్ సదుపాయాలు నేటికి 29 వ రోజున కూడా పొందలేక పోతున్నారు. ఆ వర్గం విధేయులైన ఉద్యోగులు, ఆఫీసర్లు ఖాతాదార్ల పనులు చేస్తుంటే భయపెట్టడం లేదా అటువంటివర్గం వంటి పనులు చేస్తున్నారు విధేయులైన వర్క్‌మన్ ఆఫీసర్ సహాయ సహకారాలతో చాలా బ్రాంచీలలో మామూలు పనులు యథావిధిగా పునరుద్ధరించడం సాధ్యమైంది సాధ్యమైనంత త్వరలో మిగిలిన బ్రాంచీలలో కూడా సాధారణ పరిస్థితి పునరుద్ధరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సమ్మె చేస్తున్న వర్క్‌మన్ ఇస్తున్న తప్పు సమాచారం పత్రికలతో అపోహం చేసుకోనవలదని. బ్యాంకికి సంబంధించిన అన్ని బ్రాంచీలు పూర్తిగా మూతపడిపోయినాయన్న పొరపాటు అభిప్రాయానికి రావలదని మా ఖాతాదారులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

ప్రస్తుత పరిస్థితులలో కూడా పనిచేస్తున్న బ్రాంచీలు సాధ్యమైనంత గరిష్ఠ స్థాయిలో సేవ చేయడానికి సిద్ధంగా వున్నాయి.

వర్క్‌మన్ స్టాఫ్ ప్రధానమైన కోర్కె ఎమంటే బ్యాంకి ఆఫీసర్లవర్గం తరపున కూడా చర్చలు జరిపే ప్రధానమైన ఏజెంట్‌గా తమ యూనియన్‌ను అంగీకరించాలని. ప్రస్తుత పారిశ్రామిక తగవు పరిధిలో తమ కోర్కెను పాడియుకొనలేక వర్క్‌మన్ స్టాఫ్ అక్రమమైన సమ్మెచే సే నష్టాలు పొందకుండా పుండడానికిగాను "అందోళన, ప్రత్యక్ష చర్య" అని వారే చెప్పుకొంటున్న కార్యక్రమానికి ఉపక్రమించారు ఈ విషయంలో బ్యాంకి వైఖరిని ఇంతకుముందు నిర్దుదల చేసిన పత్రికా ప్రకటనలలో పూర్తిగా వివరించబడింది.

సిబ్బంది చేసిన అక్రమమైన పనులలో కొన్నింటిని ప్రజల. గౌరవనీయులైన మా ఖాతాదారులముందు వుంచడం జరిగింది. సిబ్బంది చేసిన పనులు పరిశీలనవో కావో వారే స్వయంగా తెలుసుకొనవచ్చును. ఇక్కడిపోయిన కోడిగ్రుడ్లు, ఉమెటాలు మున్నగువాటిని విధేయులైన ఆఫీసరు, వర్క్‌మన్‌పై విసరడం, అల్మారాలకు, ఖజానాలకు అడంగా నిలబడడం, మామూలు విధేయులైన సిబ్బంది పట్ల చేతిమంది పుస్తకాలు, ఓడ్లు లాగ్కొనడం, ఖజానాలు తెరవకుండా చేయడానికిగాను అడ్డంగా కూలబడడం, అగ్రశ్రేణి మేనేజిమెంటు అధికారులు, మేనేజర్లు విధేయులైన ఆఫీసర్లు, వర్క్‌మన్‌లపై బ్యాంకి ఆవరణలలో మెగాఫోన్స్ ద్వారా జుగుప్సాకరమైన వినాదాలు చేయడం, విధులను నిర్వర్తించనీయకుండా వారిని నిరోధించడానికి గాను ఆఫీసర్లను అక్రమంగా అటకాయించడం చంపివేయగలమనడంతో సహా అన్ని రకాలుగా వారిని బెదిరించడం, ఇలిపోసు తీగలను తెంచివేయడం వంటి అక్రమమైన పనులు స్పష్టంగావారి నాయకుల ప్రేరేపణ, దర్శకత్వం క్రింద చేస్తున్నారు బ్యాంకిగల ఇలిపోసు ఎక్స్‌ఛేంజిలను మూసివేయడం, పుస్తకాలు, ఓడ్లు వంటివాటిని దాచివేయడం విధేయులైన వర్క్‌మన్‌లు, ఆఫీసరు ఎదిక్కకు పేపరేయకుండా నిరోధించడానికి వారిని కుర్చీల నుంచి బలవంతంగా తోసివేయడం, గాజు కిటికీలను పగులగొట్టడం, బోర్డులు సీట్లను చించి వేయడం వంటి పనులతో బ్యాంకి ఆస్తులను నాశనంచేయడం వంటి ప

పేద విద్యార్థులకు కాలేజీలలో ఉచితవిద్య

విజయవాడ కె.బి.ఎన్. కళాశాల స్నాతకోత్సవ సభలో హైకోర్టు న్యాయమూర్తి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, మార్చి 26—

పేద విద్యార్థులకు కళాశాలలో ఉచితంగా విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం అవకాశాలు కలుగజేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి శ్రీరాములు స్థానిక భావన్నారాయణ కళాశాలలో స్నాతకోపన్యాసంచేస్తూ సూచించారు.

స్వాతంత్ర్యంవచ్చి 25 సంవత్సరాలు అయినా ఉన్నత పాఠశాలలను కళాశాలలలో ఉచిత విద్యావిధానాన్ని అమలు చేయలేక పోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

అధిక శాతం మార్కులను పొందిన విద్యార్థులకు మాత్రమే సీట్లను కేటాయిస్తే కళాశాలలో రద్దీ తగ్గగలదని అన్నారు.

మనదేశ పరిస్థితుల కనుగుణమైన విద్యా విధానాన్ని అమలు పరచడం అవసరమని అన్నారు.

ప్రపంచంలో శాస్త్రీయ,సాంకేతిక విజ్ఞానం పురోభివృద్ధి చెందుతున్నదని. ఆ పురోభివృద్ధికి అనుగుణంగా మన విద్యా విధానాన్ని మలచుకోవాలని ఆయన సూచించారు.

స్వతంత్ర భారత దేశంలో విద్యావంతులు ప్రత్యేకంగా పట్టభద్రులు ఉన్న కాతయాంకోసం కృషి చేయాలని అన్నారు. మనదేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు పాటుపడవలసిన అవసరం కలదని, దాని వల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం కాగలదని ఆయన తెలియ చేశారు.

దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలలోను ఒకే విధమైన పాఠ్య ప్రణాళిక వుండాలని అన్నారు. ఏ ప్రాంతంలో విద్యనభ్యసించినా అన్ని ప్రాంతాలలోని వారికి సమానావకాశాలు వుండాలని అన్నారు. అందువల్ల దేశవ్యాప్తంగా ఐక్యత వుండగలదని ఆయన వివరించారు.

భాష విషయం ప్రస్తావించి విధిగా మాతృభాషకు అధిక ప్రాముఖ్యం ఇవ్వాలని అన్నారు. విదేశాల సాంకేతిక విద్యను అభ్యసించడానికి ఆంగ్లభాష అనుసంధానమని దాని కూడా అభ్యసించవలసి వుంటుందని అన్నారు. దేశంలో వివిధ భాషలు వుండడం జాతీయ భాషగా హిందీకి ప్రాముఖ్యత కొన్ని రాష్ట్రాలవారు ప్రస్తుతం నేర్చకపోయినా ముందుండు అభ్యసించకపోవచ్చునని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

పట్టభద్రులకు అధికమైన బాధ్యతలు కలవని, దేశం రూపురేఖలు దిద్దవలసివున్నదని అన్నారు. పల్లప్రాంతాలను కూడా పట్టణ స్థాయికి చేరుకునేందుకు కృషి చేయవలసిన బాధ్యత కలదని ఆయన పేర్కొన్నారు.

స్నాతకోత్సవ సభకు కె బి యన్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యస్. సుందరం అధ్యక్షత వహించి ఆరుగురు పైన్సు విద్యార్థులకు, 16 మంది ఆర్ట్సు విద్యార్థులకు, 16 మంది కామర్సు విద్యార్థులకు పట్టభద్రుల పట్టపీఠెక్లు అందజేశారు.

పట్టభద్రులలో అధిక శాతం మార్కులు వచ్చిన శ్రీ బయిన శివరామకృష్ణ అప్పారావు బంగారు పతకాన్ని కళాశాలకార్యదర్శి శ్రీ పి. శ్రీరాములు బహూకరించారు.

కళాశాల కార్యదర్శి శ్రీ కొల్లిపర వరాహనరసింహమూర్తి వందన సమర్పణ చేశారు.

ఆంధ్రేతరులకు తెలుగు భాష బోధన

హైదరాబాద్‌లో తెలుగు అకాడమీచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 26— మే నెల మొదటి వారంనుంచి తెలుగురాని విద్యావంతులైన వ్యక్తులకు తెలుగుబోధించే కార్యక్రమాన్ని తెలుగు అకాడమీ తిరిగి చేపడుతుంది

ఈ కార్యక్రమంలో ప్రాథమిక కోర్సు క్రింద ఎనిమిదివారాలు, అడ్వాన్స్‌డ్ కోర్సు క్రింద ఆరునెలల శిక్షణ ఇస్తారు

మొదట కోర్సు తెలుగుకొద్దిగాకూడా రాని వారికి రెండవకోర్సు తెలుగులో ప్రవేశమున్న వారికి వర్తిస్తుంది

శిక్షణ తరగతులు తెలుగు అకాడమీలో వని రోజుల వారానికి మూడు రోజులు, అంటే సోమ బుధ శుక్రవారాలలో సాయంత్రం ఆరింటి నుంచి ఏ మిది గంటల వరకు జరుగుతాయి.

న్యూఢిల్లీలో అఖిలభారత గ్రంథాలయ సమావేశాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి

బంగ్లాలో బ్యాంకులు, ఇన్సూరెన్స్, జౌళి మిల్లుల జాతీయం

స్వాతంత్ర్య ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో ప్రధాని ముజిబుర్ రహమాన్ ప్రకటన

ఢాకా మార్చి 26—

అన్ని బ్యాంకులు, భీమా సంస్థలు, జనపనార, జౌళి పంచదార పరిశ్రమలను జాతీయం చేస్తున్నట్లు, విదేశాలకు చెందిన బ్యాంకులు, భీమా సంస్థలను మినహాయిస్తున్నట్లు బంగ్లాదేశ్ ప్రధాని ముజిబుర్ రహమాన్ నేడు ప్రకటించారు

భారత, పాకిస్తాన్ దేశాలమధ్య మైత్రి, సహకారాలకు ఇటీవల కుదిరిన ఒడంబడిక ప్రాతిపదికపై రెండు దేశాలమధ్య మైత్రిని పెంపొందించగలమని దీక్షపూనారు.

దారిద్ర్యం, ఆకలి, అసమానతల నుంచి విముక్తికాగల స్వేచ్ఛా సమాజాన్ని ఏర్పరిచడంలో సహకరించవలసిందని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బంగ్లాదేశ్ ప్రథమ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రేడియోలో మాట్లాడుతూ ముజిబుర్ రహమాన్ ఇలా అన్నారు

"మనం కష్టకాలంలో వున్నపుడు ఇండియా మనతో మైత్రితో వుంది. మనకు స్వాతంత్ర్యం సంతోషం లభించిన ఈసందర్భంలో కూడా ఇండియా మనకు మిత్రదేశమే.

బంగ్లాదేశ్ ప్రథమ స్వాతంత్ర్య దినోత్సవం ప్రభుత్వ సమయానికి దేశమంతటా ప్రభుత్వ, ప్రయివేట్ భవనాలపై ఆకుపచ్చ ఎర్రరంగుల జాతీయపతాకం ఆవిష్కరించబడింది,

విదేశీ వాణిజ్యం జాతీయం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధాన ప్రకటనచేస్తూ విదేశీ వాణిజ్యంలో దాలవరకు జాతీయం చేయబడుతుందని, క్రమంగా పూర్తిగా స్వాధీనం చేయబడుతుందని అన్నారు.

నౌకా రవాణా పరిశ్రమను కూడా క్రమంగా జాతీయం చేయనున్నట్టు ముజిబుర్ రహమాన్ ప్రకటించారు.

కార్మికులకు, యజమానులకు మధ్య అంతర్గతంగా వున్న సమస్యలను నివృత్తిచేయడానికి విప్లవాత్మకమైన కార్మిక విధానాన్ని త్వరలో ప్రకటించగలమని ప్రధాన మంత్రి ప్రకటించారు.

33 ఎకరాల భూ పరిమితి

కుటుంబానికి ఒక వంద బీఘాల (సుమారు 33 ఎకరాలు) భూమి పరిమితి విధించాలని షేక్ ముజిబ్ ప్రకటించారు. అయితే, ఈ పరిమితిని నెమ్మదిగా తగ్గిస్తామని ఆయన వాగ్దానం చేశారు.

శాస్త్రీయ పద్ధతిలో మొత్తం సాంఘిక వ్యవస్థను మార్చే ఉద్దేశంతో ఈ చర్యలను తలపెట్టినట్లు షేక్ చెప్పారు. దోపిడీలేని వ్యవస్థ ఏర్పాటు చేయడం, జాతీయ సంపదను ప్రజలు సమానంగా పంచుకొనేటట్టు చేయడం ఈ చర్యల లక్ష్యమని ఆయన అన్నారు.

ప్రధాన ఎగుమతి, దిగుమతులను ప్రస్తుతానికి బంగ్లాదేశ్ వాణిజ్యసంస్థ ఆధీనంలో ఉండడం జరుగుతుందని శ్రీ రహమాన్ చెప్పారు.

జాతీయం చేసిన సంస్థల మాజీ యజమానులు తమ దేశభక్తిని ప్రదర్శించి, కొత్త యజమానులైన 75కోట్ల బంగ్లాదేశ్ ప్రజల తరఫున ఆ సంస్థలను నడపవలసిందని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్‌ను అభివృద్ధిచేయడానికి మూడు వేల కోట్ల రూపాయల విలువగల వనరులను పాకిస్తాన్ అధికార ముఠా దోచుకుపోయిన విషయాన్ని షేక్ ముజిబ్ గుర్తుచేశారు.

అలీన విదేశాంగ విధానం

అలీన విధానం ప్రాతిపదికపై విదేశాంగ విధానం రూపొందించడం జరిగింది, క్రియాశీల తటస్థ విధానం అనుసరిస్తామని ప్రధాని వివరించారు.

శాంతి సాధనకు తాము అంకితమైనామని, అగ్రరాజ్యాల కూటములకు దూరంగా వుంటామని షేక్ ముజిబ్ చెప్పాడు.

విదేశీ సహాయం

శాంతియుత సహజీవనంవల్ల తమకు విశ్వాసం కలదని, పొరుగు దేశాలన్నిటితో స్నేహ సంబంధాలు ఏర్పాటుకు తాము ఆసక్తితో వున్నామని, సహాయం చేయడానికి సిద్ధమైన ఏ దేశంనుంచైనా సహాయం స్వీకరిస్తామని ప్రధాని ప్రకటించారు.

అయితే ఆ సహాయం షరతులు లేకుండా వుండాలని అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా సమానహోదాలో, సార్వభౌమాధికారంవల్ల గౌరవం ప్రాతిపదికపై ఆ సహాయం వుండాలని ప్రధాని స్పష్టంచేశారు.

బంగ్లా రాయబారికి అభినందన పరంపర

న్యూఢిల్లీ, మార్చి 26 —బంగ్లా జాతీయ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబారి డాక్టర్ మాలిక్‌కు నేటి సాయంత్రం అభినందనలు తెలియజేసిన వారిలో ఉపరాష్ట్రపతి శ్రీ పాఠక్, ప్రధాని ఇందిర, కేంద్ర మంత్రులు, దౌత్యవేత్తలు, పార్లమెంటు సభ్యులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి మాథెక్ షా వున్నారు.

రాయబార కార్యాలయాలు ఏర్పాటుచేసే విందులకు సాధారణంగా హాజరుకాని ప్రధాని ఇందిర నేటి విందుకు హాజరైనారు.

బంగ్లాదేశ్ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ మాలిక్ విందుచేశారు.

సోవియెట్ పత్రికల వ్యాఖ్యానాలు

మాస్కో, మార్చి 26 — బంగ్లాదేశ్ ప్రథమ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోవియెట్ పత్రికలు నేడు వ్యాసాలను ప్రచురించాయి. మైత్రీపూర్వకమైన వ్యాఖ్యానాలుకూడా చేశాయి

కమ్యూనిస్టు పత్రిక ప్రావ్దా చిత్రగాంగ్‌పై ఒక వ్యాసం వ్రాసింది అక్కడనే సంవత్సరం క్రితం బంగ్లాదేశ్ అజ్ఞాత రేడియో కేంద్రంనుంచి స్వాతంత్ర్యం ప్రకటించింది.

వేములవాడలో కవిసమ్మేళనం

వేములవాడ, మార్చి 2 —కరీంనగరం జిల్లా వేములవాడలో ఉగాది సందర్భంగా కవి సమ్మేళనం జరిగినది. శ్రీ గూడూరి సీతారాం అధ్యక్షతన జరిగిన ఈ కవి సమ్మేళనంలో శ్రీ బొప్పకట్ల చంద్రమౌళి, శ్రీ కేశన్న గారి రాజశేఖర్, శ్రీ అర్. మాధవరావు, శ్రీ పురాణం రామచంద్ర ప్రభృతులు తమ రచనలను వినిపించారు.

రాశిఫలం

28-3-1972 మంగళవారం

1894 శక చైత్ర 8

రాహుకాలం పా॥ 3.00 నుంచి 4.30. యమగండం వ. 9.00 నుంచి 10.30. మ॥ 1.30 నుంచి 3.00, దు. వ. 8.24 నుంచి 9.12. పు దు. మ. 10.48 నుంచి 11.36 గంటలవరకు.

చతుర్థి తిథి, పుష్య మధ్యాహ్నం వరకు, తదుపరి ఉత్తర. నూతన కార్యాలు ప్రారంభింపరాదు. ప్రయాణాదు సామాన్య ఫలమిస్తాయి.

ఈనాడు జన్మించినవారు ముక్కోపులు; ప్రమాదాలకులోనయేవారు అవుతారు. స్వేచ్ఛా జీవితాన్ని ఆశిస్తారు. ఉద్యోగస్తులకు పని భారం అధికం.

మేషం: ఖర్చులు పెరుగుతాయి. దైవిక కార్యాలకు మాత్రం యత్నించవచ్చు. ఋణదాతల ఒత్తిడి. అశాంతి.

వృషభం: ఖర్చులు పెరుగుతాయి మనశ్శాంతి తగ్గి. కొన్ని సమయాలలో ఉద్రేకం పెరుగుతుంది. కుటుంబ సుఖం. అధికారులను కలవవచ్చు.

మిథునం: మిశ్రమ దినం. కొన్ని పనులలో విజయంవున్నా మనశ్శాంతి తగ్గుతుంది. కుటుంబ సుఖం తక్కువ, ఉద్యోగస్తులకు అశాంతి. పని భారం.

కటకం: నూతన బాధ్యతలను స్వీకరించరాదు. మాటలలో, చేతలలో ఆతగ్రత్తల వల్ల కష్టనష్టాలు. కుటుంబ సుఖం లేదు ఖర్చులు పెరుగుతాయి.

సింహం: ప్రయాణాలు సుఖప్రదమవు అస్తి సంబంధమైన చర్యలు వివాదాలకు దారితీస్తాయి. కొన్ని పనులు యత్నించి ధనలాభం పొందవచ్చు.

కన్య: అశుభమైన కాలం. గృహంలో విశ్రాంతిగా గడపడం ఉచితం. ధనదాయంలో వ్యక్తి.ఉద్యోగాలలో చిక్కులు. ఆరోగ్యం.

తుల: కుటుంబంలో సుఖం లేదు. విద్యలకు అనారోగ్యం. ఉదయం మనశ్శాంతి. నూతన బాధ్యతలు కూడవు.

వృశ్చికం: శుభమైనకాలం. కుటుంబసుఖం హెచ్చు. ప్రతి పనిలోను విజయం. ధనదాయం పెరుగుతుంది, వృత్తి, ఉద్యోగాలలో నూతన యత్నాలు ఫలిస్తాయి.

ధనస్సు: అశుభమైన కాలం. ఏ పనిలోను సుఖం కనపడదు. సంతానానికి చిక్కులు, ఋణబాధ, దైవిక కార్యాలు యత్నించడం శుభం.

మకరం: కుటుంబ కలహం, ప్రయాణాలలో చిక్కులు. ఆరోగ్యం తగ్గుతుంది. దైవిక కార్యాలలోకూడా ఫలం సామాన్యం.

కుంభం: కుటుంబ సుఖం, నూతన యత్నాలు లాభిస్తాయి. వృత్తి, ఉద్యోగాలలో విజయం, రాత్రి అశుభాన్నిస్తుంది.

మీనం: స్థిరాస్తి సంబంధమైన అటంకాలు; ప్రయాణాలలో చిక్కులు. ధనదాయం పెరుగుతుంది, కుటుంబ సుఖం.

—చల్లావారు

పాక్ అధికారుల కిరాతక చర్యలు

పట్టుబడిన భారత సైనికులను చిత్రహింసలకు గురిచేసిన దారుణ సంఘటనలు

న్యూఢిల్లీ మార్చి 26 — కడచిన డిసెంబర్ యుద్ధంలో పట్టుబడిన భారత సైనికులను పాకిస్తాన్ అధికారులు చిత్రహింసకు గురిచేసిన సంఘటనలు తెలియవచ్చాయని విదేశ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ మొన్న రాజ్యసభలో వెల్లడించారు.

పాకిస్తాన్ సయోధ్య సంతకం చేసిన జెనీవా ఒప్పందానికి విరుద్ధంగా ఈసంఘటనలు జరిగాయని శ్రీ సింగ్ చెప్పారు.

ప్రశ్నలకు లిఖితపూర్వక సమాధానాలు ఇస్తూ శ్రీ సింగ్. యుద్ధంలో పట్టుబడిన భారతీయ జవానులు పాకిస్తానీలు చిత్రహింస పెట్టారని, బంగ్లాదేశ్‌లోని ముక్తివాహిని, అక్రమిత సందులో సయోధ్యరేఖ కొందరిని వధించారని తెలియజేశాడు.

ఈ సంఘటనలపై దర్యాప్తుజరపడం కోసం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థకు తెలియజేయడం జరిగింది.

బంగ్లాకు అమెరికా గుర్తింపు సమస్య

త్వరపడవలసిన అవసరం లేదని వైట్‌హౌస్ భావన

వాషింగ్టన్, మార్చి 26— బంగ్లాదేశ్‌ను గుర్తించవలసిందిగా అమెరికా విదేశాంగశాఖ చేసిన సిఫారసు నేడు వైట్‌హౌస్‌కు చేరింది. అయితే ఈ విషయంలో త్వరపడి నిర్ణయం తీసుకొనవలసిన అవసరం లేదని వైట్‌హౌస్ భావిస్తున్నట్లు అధికారులు చెప్పారు.

బంగ్లాదేశ్‌లో సహాయ కార్యక్రమాలపై విపేదిక సమర్పించడానికి ఢాకాలో వి అమెరికా ప్రతినిధి హెన్రీ స్పీవాక్‌ను ఇక్కడకు పిలిపించినట్లు అధికారులు చెప్పారు.

"వ్యక్తిగత ఆస్తులనీ రద్దుకాగల ప్రమాదం"

ఆస్తిహక్కు రద్దు ప్రతిపాదనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి హెగ్డే వ్యాఖ్య

బొంబాయి, మార్చి 26—

ఆస్తి హక్కును రద్దు చేసినందువల్ల ప్రతివ్యక్తిదగ్గిర ఎటువంటి ఆస్తినైనా స్వాధీనం చేసుకొనే అవకాశం ప్రభుత్వానికి లభిస్తుందని సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ కె. ఎస్. హెగ్డే నేడు హెచ్చరించారు.

భారతీయ విద్యాభవన్ ఇక్కడ ఏర్పాటు చేసిన బాబూ రాజేంద్రప్రసాద్ స్మారకోపన్యాసాల పరంపరలో ఒక భాగంగా "రాజ్యాంగంపట్ల దృక్పథాలు" అన్న అంశంపై ప్రసంగిస్తూ అలా అన్నారు.

పట్టకు మాజీ ప్రధాన న్యాయమూర్తి హృదయుల్లా అధ్యక్షత వహించారు.

జస్టిస్ హెగ్డే ఇంకా ఇలా అన్నారు:

"ప్రజలు ఎన్నుకొన్న చట్ట సభలే ఒకానొకటిలో పౌరుల హక్కులను అపహరించడానికి పందేహించలేదని చరిత్ర విరూపిస్తున్నది.

"ఉద్దేశం అన్నది హేతుబద్ధమైనదా అలా కాదా రీతిని తీర్పివ్వనట్లు, ఉల్లంఘనకు గురైన వారి నోళ్ళు నొక్కినట్టు దేశ చరిత్రలో బాటి చెబుతున్నాయి.

సమాజంలో అవసరమైన మార్పులన్నీ ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారానే వచ్చి తీరాలని అన్నారు.

ప్రాథమిక స్వత్వాలు, ఆదేశకసూత్రాలు పరస్పర విరుద్ధంగా వున్నట్టు కనిపించినా ఒకదాని పొంకటి సమన్వయించుకొంటూనే వుంటాయని వివరించారు.

న్యాయశాస్త్రం ముందు అందరూ సమానంగాకూడా వుంటేనూ, దేశానికు రక్షణ లేకపోతేనూ ప్రజాస్వామ్యం అర్థరహితమనికూడా ఆయన స్పష్టం చేశారు.

రాజ్యాంగంలో నిక్షిప్తం చేసిన ప్రాథమిక స్వత్వాలు, ఏ దేశంలోనైనా ఎవరైనా పూర్తి ఆయుర్దాయంతో జీవించడానికి అవసరమైన కనీసపు హక్కులవంటివేనని సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ హెగ్డే అన్నారు.

రాజ్యాంగంలోని మార్గదర్శక సూత్రాలను అమలుపర్చడానికి రాజ్యాంగంలో కొన్ని సూత్రాలు కొడుంటే బాగుండి అటంకంగావున్నాయన్న ప్రచారం జరుగుతున్నదని కూడా ఆయన పేర్కొన్నారు.

ఈ విషయంలో జరుగుతున్న వివాదం గురించి ప్రస్తావిస్తూ అలా అన్నారు.

"శ్రీ పురుషు లందరికీసమానమైన పనికి సమానమైన ప్రతిఫలం ఇచ్చే విషయంలో, 14 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలందరికి విద్య సమానంగా వుండాలని, జీవనోపాధికి అవకాశాలు కల్పించాలని, విద్యార్జన విరుద్ధోగం అంగవైకల్యం, అనారోగ్యం వంటి విప్పుహోయు పరిస్థితులలో ప్రభుత్వం సహాయం చేయాలన్న అంశాలు రాజ్యాంగం ఇచ్చిన నిర్దేశాలను ప్రభుత్వం ఎందుకుఅమలు పర్చలేదో కారణం మనకు ఎవరు చెప్పలేదు"

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హక్కులను పర్యవేక్షించగల కోర్టులు లేకపోతే ఇండియాకు గల ఫెడరల్ రాజ్యాంగానికి అర్థం వుండదని కూడా విమర్శించారు.

"న్యాయ స్థానాలను విమర్శించే వారు బహుశా రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక స్వత్వాలపట్ల విశ్వాసంలేనివారు అయి వుండాలి.

నేను న్యాయస్థానాల స్వేచ్ఛను అరికట్టాలన్న ప్రయత్నం జరుగుతున్నదని. అయితే ఈ పద్ధతే ముందు ముందు ఉపయోగించి స్వేచ్ఛను అపహరించడానికి ప్రోత్సాహం కాగలదనికూడా జస్టిస్ హెగ్డే హెచ్చరించారు.

"దేశ పరిపాలనకు అవసరమైన ఒక విభాగంపట్ల ప్రజలప్రతికేతనం రెచ్చగొడితే మరి కొన్నింటి పట్ల కూడా రెచ్చగొట్టవచ్చును" అని అన్నారు.

న్యాయవరిపాలనకు అవసరమైనదాన్ని పునర్వ్యవస్థీకరణకురాజ్యాంగం అనుకూలంగా మలచబడిందని అటువంటి రాజ్యాంగాన్ని న్యాయంగా పరిశీలించగలన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

"మన వైపల్యాలకు రాజ్యాంగాన్ని నిందించరాదు" అనికూడా సుప్రీంకోర్టు న్యాయమూర్తి అన్నారు.

టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన పని చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

విజయవాడ రైల్వే స్టేషన్ క్రింద అన్‌లోడింగ్ కోర్ వర్గాలకు గల స్పెషల్ సైడింగ్‌వద్ద వున్న వాగన్ నుండి అన్‌లోడ్ చేసిన బొగ్గు మిర్చ్ పౌడరు ఫ్యాక్టరీకి లోడింగ్‌చేసి మరియు ట్రాన్స్‌పోర్టు చేసి మరల అక్కడ అన్‌లోడింగ్ చేసి చెప్పిన ప్రకారము ఫ్యాక్టరీ స్థలములో స్టాక్ చేయుట రేటు సెట్రేట్ దన్ను ఒకటికి తెలియపర్చవలయును. కంట్రాక్టు 1-1-72 నుంచి 31-3-1973 వరకు అమలులో వుండును. టెండరుదార్లు రు. 1 000/-లు (వేయిరూపాయలు మాత్రం) "రెవిన్యూ డిపాజిట్" క్రింద డిపాజిట్ చేసి టెండరుతోపాటు ఒరిజినల్ చలాను జతపరచవలెను.

టెండరుదారుడు దిగువ సంతకముదారునితో కంట్రాక్టులో ప్రవేశించవలయును.

1. టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేదీ 31-3-1972
2. టెండర్లు తెరచు తేదీ 31-3-1972 మ॥ గం. 3-00

ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా అంగీకరించుట లేదా నిరాకరించు అధికారము ప్లాంట్ మేనేజరు రిజర్వుచేసుకొనియున్నారు.

కె. రామకృష్ణారావు,
ప్లాంటు మేనేజరు.

భీమవరం మునిసిపాలిటీ టెండరు నోటీసు

Roc. No. 349/70 E1, D 24-3-72.

భీమవరం మునిసిపాలిటీలో ఈ క్రింద సూచించిన పనిచేయుటకు సీలు టెండర్లు మునిసిపలు కమీషనరుగారిచేగాని, వారివలన అధికారము పొందినవారిచేగాని 20-4-72 తేది సాయంకాలము 4.00 గంటలవరకు తీసుకొనబడును. పదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరుగానున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

టెండరు షెడ్యూళ్ళు రు. 10-10లు మునిసిపలు ట్రెజరీలో చెల్లించి 18-4-72 తేదీలోగా మునిసిపల్ ఇంజనీరుగారివద్దనుండి పొందవచ్చును.

వ. నెం.	పని వివరం	ఎస్టిమేటు మొత్తం	టెండరు డిపాజిట్టు	టెండరు షెడ్యూళ్లు అమ్మబడు అఖరుతేదీ	టెండరు తీసుకొనుటకు ఆఖరుతేదీ	పని పూర్తి చేయవలసిన కాలం
		రూ.	రూ.			
1.	శ్రీ అల్లూరి సీతారామరాజు మెమోరియల్ హాలు ఆవరణలో షావురూములు మరియు వసతి గదులు నిర్మించుటకు	90,000	4,500	18.4.72	20.4.72	31.12.72

(సం) కె. హనుమంతరావు,
మునిసిపల్ కమిషనర్, భీమవరం.

గుంటూరు మిరపకాయల మార్కెట్టులో తీవ్రమాంద్యం

ఎగుమతి అవకాశాలు లేకపోయినందువల్ల 32కోట్ల రూపాయల సరుకు పేరుకుపోయినదట

విజయవాడ, మార్చి 26—

మిరపకాయల ఎగుమతివ్యాపారానికి ప్రఖ్యాతిగాంచిన గుంటూరు మార్కెట్టులో కడచిన కొలది రోజులనుంచి మాంద్యం ఏర్పడింది. ఎగుమతులు పడిపోడంతో సరుకు పేరుకొనిపోయింది.

రైతులదగ్గర 32 కోట్ల రూపాయలు విలువచేసే తొమ్మిది లక్షల క్వింటాల్స్ విలవ వున్నట్లు తెలుస్తున్నది.

గుంటూరు పట్టణంలోనే రెండుకోట్ల రూపాయలు ఎలువచేసే 50 వేల క్వింటాల్స్ మిర్చి ఎగుమతి అవకాశాలకోసం గిడ్డంగులలో వున్నదట. ఈ పరిస్థితి ఇలా వుండగా గ్రామాలనుంచి లారీలు, బండ్లలో మిరపకాయ పట్టణానికి వస్తున్నది.

పొరుగునగల ఒంగోలు, కృష్ణా, ఖమ్మం, వరంగల్లు జిల్లాల నుంచి రోజుకు పగటున పదివేల క్వింటాల్స్ వరకు గుంటూరు వస్తూ వుంటుంది.

మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఢిల్లీ బీహార్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలకు మిరపకాయలు ఎగుమతి అవుతాయి.

గుంటూరు మిరపకాయల వర్తక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జి. వీర నారాయణ పి. టి, ఐ. విలేకరితో ఇలా అన్నారు:

"రైల్వే వ్యాగన్ల కొరత, మిరపకాయల ఉత్పత్తి పెరుగడలవల్ల ఈ సంక్షోభం ఏర్పడింది.

మొత్తం నాలువేల వ్యాగన్లు అవసరం కాగా, 1500 వ్యాగన్లు మాత్రమే రైల్వే అధికారులు కేటాయించారు.

ప్రతి సంవత్సరం పది లక్షల టన్నుల మిరపకాయలు వ్యయం కాగా ఈ ఏడాది 15 లక్షల టన్నుల మేరకు ఉత్పత్తి అయిందని స్పష్టం చేశారు,

మిరపకాయల మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిన కారణంగా క్వింటాల్‌కు వంద రూపాయల వంతున తగ్గిందని, ప్రస్తుతం ధర 350 రూపాయలని కూడా తెలుస్తున్నది.

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

టెండరు నోటీసు

Roc No. Adv 20/EE2/72 Dt 10-3-72

1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టి.టి.డి, తిరుపతి గారిచే ఈ దిగువ పేర్కొన్న పనులకుగాను రిజిస్టరు కాంట్రాక్టర్లవద్ద నుంచి సీలువేయబడి టెండర్లు కోరబడుచున్నవి. టెండరు సీలువేయబడిన కవరులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ii. టి. టి. దేవస్థానములు. తిరుపతి వారికి 4.4.72 తేదీ సాయంత్రము 3 గం॥ (IST) లోపల చేరునటు పంపవలెను, వాటిని అదేరోజు సాయంత్రము 3.15 గం॥ తెరువబడును.

2. టెండరు డాక్యుమెంట్లు బరోడా సెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా ఆంధ్రా బ్యాంకు రిమిటెన్స్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం అకౌంట్స్ I-B7 హెడ్ క్రింద చెల్లించి చలాన పొంది ఆ చలాను దాఖలుచేసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-ii వారి కార్యాలయమునుండి 20.3.72 నుంచి 3.4.72 తేదీవరకు (రెండు రోజులు కలుపుకొని) ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును. ఈ సొమ్ము ఎటువంటి వర్తితులో నూ వాపసు చేయబడదు.

3. టెండరుదారుని హామీపై టెండరు డాక్యుమెంట్లు పోస్టు ద్వారా పంపబడును. అట్లు పంపినపుడు జరిగే ఆలస్యములకు డిపార్టుమెంటు బాధ్యత వహించదు.

4. డిపార్టుమెంటుచే పనుయిచేయబడు నిర్ణీత ఫారములో వున్న టెండర్లు సీలువేసిన కవరులో పెట్టి కవరుపై "టెండరు" అని వ్రాసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-ii, తిరుపతి వారిపేర పంపాలి. కవరుపై టెండరుదారుని పేరు, పనియొక్క పేరు తెలియపర్చాలి.

వ. నెం.	పని యొక్క పేరు	పని యొక్క విలువ	ఎర్నెస్టు మనీ డిపాజిట్	అగ్రిమెంటు పద్ధతి	పని పూర్తి చేయు కాలము	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు
1	2	3	4	5	6	7
1.	టి.ఆర్. నెం. 461/EE-II/71-72	రు.	రు.			రు.
	స్టోన్ క్రషర్ అమ్మకము	40 000/-	1,000/-	—	ఒక మాసము	5/-
2.	టి ఆర్. నెం. 462/EE-II/71-72					
	అల్వీన్ రెన్నీఫ్రాకెటర్ హైప్రెషర్ డబుల్ యాక్టింగ్ గ్రౌటింగ్ మెషిన్ అమ్మకము	22 000/-	550/-	—	ఒక మాసము	5/-
3.	టి.ఆర్. నెం. 463/EE-II/71-72					
	పి. ఎస్. జి. సెంట్రిఫ్యూగల్ పంపు 5 H. P. మోటారుతో అమ్మకము	20 000/-	500/-	—	ఒక మాసము	5/-
4.	టి.ఆర్. నెం. 464/EE-II/71-72					
	80 H. P. విద్యుత్శక్తితో నడచు ఎయిర్ కంప్రెషర్ తోనా అమ్మకము	24 000/-	600/-	—	ఒక మాసము	5/-
5.	టి.ఆర్. నెం. 465/EE-II/71-72					
	లైమ్ గ్రైండింగ్ మెషిన్ అమ్మకము	9.800/-	240/-	—	ఒక మాసము	5/-

(సం) యం. చంద్రమౌళిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

నిరుద్యోగ పట్ట భద్రుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర కృషి

—బందరులో బి. వి. సుబ్బారెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, మార్చి 27—

విద్యా సౌకర్యాలు అధికమైనకొద్దీ పట్టభద్రుల సంఖ్య అధికమై నిరుద్యోగ సమస్య తీవ్రరూపం దాల్చినదని, రాష్ట్రంలో అనతి కాలంలోనే చదువుకున్న నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించ దాని: తీవ్రమైన కృషి జరుగుతున్నదని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్య మంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నిన్న ఇక్కడ వివరించారు.

స్థానిక నోబుల్ కాలేజి ఆరవ వార్షిక స్నాతకోత్సవం సభలో ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటూ. అర్ధశతాబ్ది క్రితం ఆంధ్రలో నాలుగు కళాశాలే వుండేవని. ఆ రోజులలో ప్రథమశ్రేణి కళాశాల ఇందు నోబుల్ కాలేజి ఒక్కటే అని, ప్రపంచంలో ఉన్నత పదవులను అలంకరించినవారిలో చాలమంది ఆంధ్రులు నోబుల్ కాలేజిలో ఉత్తీర్ణులైన వారేనని, అటువంటి ఎన్నో చరిత్ర కలిగిన కళాశాల అభివృద్ధిని ఎడిపోకుండా నేటి విద్యార్థులు పరిరక్షించవలెనని అభిలాషించారు.

స్నాతకోత్సవం సభకు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎస్. త్యాగరాజు అధ్యక్షత వహించి కళాశాల నివేదికను సమర్పించారు.

తొలుత శ్రీ జె. ఆర్. ముత్యాలు ప్రార్థన చేశారు. పూర్వ విద్యార్థి సంఘం తరపున శ్రీ కింగెట్ శ్రీధరం నాయుడు స్వాగతం పలికారు. యువజన నాయకులు శ్రీ డి. కేశాజి ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎస్. త్యాగరాజును సన్మానించారు.

శ్రీ ఎస్. డి. ఆనందరావు కామ్యుయేల్ స్నాతకోత్సవ సందేశం ఇచ్చారు. శ్రీ ఎల్. జె విక్టర్ వాటరీ టవర్‌కు ప్రారంభోత్సవం చేశారు.

విద్యార్థినుల విభాగం తి మందిరానికి శ్రీమతి ఎస్. ఆనందరావు కామ్యుయేల్, విద్యార్థుల విభాగం మందిరానికి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి శంకుస్థాపనలు చేశారు.

పట్టభద్రులైన విద్యార్థులకు డిగ్రీప్రదానం జరిగిన ఏడవ శ్రీ వి. శేషగిరిరావు వందన సమర్పణం చేశారు.

వేమన వెలిగించిన విప్లవ జ్యోతులు

జాజ్వల్యమానంగా ప్రకాశిస్తున్నట్టు విశాఖ సభలో విశదీకరణ

కాకినాడ, మార్చి 27— వేమన త్రిశతి జయంతి ప్రారంభోత్సవం మొన్న ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రొఫెసరు కె. వి. ఆర్. నరసింహం అధ్యక్షతన జరిగినది.

ప్రొఫెసరు తూమాటి దొణప్ప స్వాగతం పలుకుతూ, వేమన 17వ శతాబ్ది వాడని, ఆయన మూడువందల ఏండ్లనాడుచెప్పిన నీతి ఈ నాటికి అవశ్యకరం అనవలసినదని. ప్రజానీకానికి వేమన ప్రబోధం అందచేయడం అవసరమని. ఈ విషయంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం సాంస్కృతికోద్యమాన్ని సాగిందనున్నదని అన్నారు.

అధ్యక్షులు శ్రీ నరసింహం వేమన పద్యాలను పఠించి పాఠభేదాలు చేయవలసి వున్నదన్నారు.

ప్రొఫెసరు ఓరుగంటి రామచంద్రయ్య సభను ప్రారంభిస్తూ వేమన మన మహాకవులలో ఒకరని, తాను తరించి ఇతరులను తరించచేసిన అద్వితీయ తత్త్వవేత్త అని అభివర్ణించారు.

శ్రీ గవిని వెంకటస్వామి వేమన సాంఘిక సంస్కరణ వైఖరిని వివరించారు.

శ్రీ జి.వి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి వేమన కాలాన్ని అధ్యయనం కని అని పోదాహరణంగా పేర్కొన్నారు.

శ్రీ వి. రామకృష్ణారావు వేమన భావాలను అనుభవిస్తేయడానికి పరిణత వయస్కులు చిరకాలంగా ఎదురుచూస్తూనే వచ్చారని, కాని, వేమన వెలిగించిన విప్లవజ్యోతి నేటికి జాజ్వల్యమానంగా ప్రకాశిస్తున్నదని, ఆంధ్ర దేశంలో మొట్టమొదటి హేతువాది. సంఘ సంస్కారి. విప్లవకవి వేమన అని అభిప్రాయించి, వేమనను గురించి తాము వ్రాసిన కొన్ని పద్యాలను చదివారు.

శ్రీ యార్లగడ్డ బాలగంగాధరరావు కొన్ని వేమన పద్యాలను చదివారు.

శ్రీ ప్రయాగ వందన సమర్పణతో సభ ముగిసినది.

నావెల్ ప్రాజెక్టు: విశాఖపట్టణం

విశాఖపట్టణం, నావెల్ బేస్‌వద్ద అడ్మిరల్ స్ట్రైటన్ బిల్డింగ్ నిర్మించుటకు, పెండు దాక్యుమెంట్లు ఇచ్చుటకు 8-4-1972 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ రు. 10.30 లక్షలు. వివరములకు 29.3.1972 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.

davp-681 (67)/71

వర్గీకృత ప్రకటనలు

వేలంవోటీను

పశ్చిమ గోదావరి జిల్లా కొ ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్. ఎలూరు వారి 1966 వారో మార్కు లారీ నెం. A. P. W. 4089 ది. 5-4-72 మధ్యాహ్నము 3 గం॥కు వదరు ఆఫీసు ఆవరణలో బహిరంగ వేలముద్వారా విక్రయింపబడును. పాట నిబంధనలు ఆఫీసు పనిచేయు వేళలందు ఆఫీసు సూపరింటెండెంటుగారిని అడిగి తెలుసుకొనవచ్చును. ఇట్లు,

ఎస్. ఎస్. పోయయాలు,
డిప్యూటి రిజిస్ట్రార్/బిజినెస్ మేనేజర్.

పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చట్టం, 1956 చే స్థాపింపబడినది)

హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు/1 యూనిట్

ది న్యూ ఏపియాటిక్ ఇన్సూరెన్సు కం. లిమిటెడ్ వారిచే శ్రీ కె. హనుమంతరావు గారి జీవితముపై జారీ చేసిన నెం. 59070356 గల పాలసీ పోయినదని తెలియచేయనది, ఈ తేదీనుంచి ఒక నెల రోజులలోపు ఎలాంటి ఆక్షేపణలు రాకున్నచో పరెండర్ వాల్యూ చెల్లింపబడును.

హైదరాబాద్, 28.3.1972 } (సం) ఎ. శ్రీనివాసన్, డివిజనల్ మేనేజర్.

గుంటూరు జిల్లాలో గవర్నర్ పర్యటన కార్యక్రమం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు మార్చి 27— ఏప్రిల్ 4, 5, 6 తేదీలలో రాష్ట్ర గవర్నరు పర్యటనకు సంబంధించిన సవరించిన కార్యక్రమం వివరాలు:

ఏప్రిల్ నాలుగవ తేదీన గవర్నర్ నందిగామనుంచి కారులో బయలుదేరి అరు గంటలకు గుంటూరు ఇరిగేషన్ బంగళా చేరుకుంటారు. జిల్లా కలెక్టర్ గుంటూరు మునిసిపాలిటీ చైర్మన్‌ను, అధికారులను గవర్నరుకు పరిచయం చేస్తారు.

అయిదవ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శిస్తారు అక్కడ శిశువికిత్సా విభాగానికి ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడి నుంచి కారులో అమరావతివెళ్ళి శ్రీ అమరలింగేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శిస్తారు. భగవంతునికి అలయంలో పూజలు సమర్పిస్తారు. తరువాత గవర్నర్ అమరావతిలోని వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తారు.

అమరావతినుంచి కారులో బయలుదేరి విడుముక్కల గ్రామం వెడతారు. అక్కడ హౌసింగ్ కాలనీకి ప్రారంభోత్సవంచేస్తారు. తిరిగి 11.40 గంటలకు గుంటూరు చేరుకుని విశ్రాంతి తీసుకుంటారు. సాయంత్రం 4.40 గంటలకు గుంటూరు మునిసిపల్ ఆఫీసుకు వెళ్ళి, పౌరసన్మానాన్ని స్వీకరిస్తారు. తరువాత బ్రహ్మానందరెడ్డి పిడియంకు వెళ్ళి ఎన్. ఎన్. వి. కాలేజి గౌరవవందనాన్ని స్వీకరిస్తారు. తరువాత గాంధి కమ్మూనిటీ భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. 7.40 గంటలకు ఆంధ్రా క్రిస్టియన్ కాలేజిని సందర్శించి అక్కడ విందులో పాల్గొంటారు.

అరవ తేదీ ఉదయం నల్లపాడులోని సెంట్ జోసెఫ్ జూనియర్ కాలేజిని సందర్శిస్తారు. తరువాత జగ్గయ్యపేటవెళ్ళి సాంఘిక సంక్షేమ బోర్డు కేంద్రాన్ని సందర్శిస్తారు. గుంటూరులో వి కాలేజి వికేంద్రాన్ని, పౌరాణిక రిడ్రైయింగ్ ప్యాకరీని గవర్నర్ దర్శిస్తారు.

మధ్యాహ్నం 3.30 గంటలకు బయలుదేరి తక్కెళ్ళపాడు గ్రామం వెడతారు. అక్కడ ఒక రోడ్డుకు ప్రారంభోత్సవం చేస్తారు.

కొలకలూరులో యస్. బి. వి. కాలనీకి శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 4.15కు బయలుదేరి తెనాలి వెడతారు. అక్కడ ప్రభుత్వ వైద్యకాలేజి పరిశీలనకు విభాగానికి ప్రారంభోత్సవం చేస్తారు. ఆరుగంటలకు గుంటూరువెళ్ళి భారత వాణిజ్యమండలి గుంటూరు శాఖ సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

ఎడవతేదీ ఉదయం కారులో ఒంగోలు వెడతారు. తిరిగి తొమ్మిదవ తేదీన కారులో బయలుదేరి మంగళగిరి దేవాలయాన్ని సందర్శిస్తారు. ఉదయం 10.00కు విజయవాడ ప్రభుత్వ అతిథి భవనానికి చేరుకుంటారు.

సిరిస్ లేబొరేటరీలు

గుంటూరు వైద్య కళాశాల విద్యార్థుల సందర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 27— గుంటూరు వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులు, ప్రొఫెసర్లు సుమారు 250 మంది ఇక్కడి సిరిస్ లేబొరేటరీలను సందర్శించి, వివిధ విభాగాలు పని చేస్తున్న తీరును పరిశీలించారు. వైద్య విద్యార్థులకు మందుల తయారీ పద్ధతులలో పట్టిన అవగాహన ఏర్పడడానికి సిరిస్ లేబొరేటరీల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి. ఎస్. రాజు, డైరెక్టర్ శ్రీ పి. జి. నాగ్ ఈ పర్యటనను ఏర్పాటుచేశారు.

లేబొరేటరీలో టాబ్‌లెట్లు, ఇంజక్షన్లు తయారుచేసే విధానాలను వైద్య విద్యార్థులకు వివరించడం జరిగింది, స్థానిక డాక్టర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తరువాత లేబొరేటరీ ఆవరణలో అందంగా అలంకరించిన వందల్లో విద్యార్థులకు, అతిథులకు తేనీటివిందు చేశారు.

గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కోదండరామయ్య, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ కనకమహాలక్ష్మయ్య, డాక్టర్ వెంకటసుబ్బా ప్రభృతులు ప్రసంగించారు

కుమారి పద్మజ, కుమారి భారతి, కుమారి భారత లక్ష్మి, కుమారి నాగమణి, కుమారి అమిత, కుమారి ప్రమీల కొన్ని పాటలు పాడారు. శ్రీ కృష్ణప్రసాద్ ధన్యవాద కరణ చేశారు.

కుమారి పద్మజకి ఉత్తమ గాయని బహుమతి లభించింది. లేబొరేటరీ తమ విభాగాన్ని శుభ్రంగా వుంచినందుకు శ్రీ గంగరాజుకు బహుమతి లభించింది. శ్రీ జి. ఎస్. రాజు పతకజీ బహుమతులను అందజేశారు.

శ్రీ జె. ఎ. నారాయణరావు ఆధ్వర్యంలో కుమారి పద్మజ, శ్రీ కె. సంజీవరావు లలిత సంగీత కార్యక్రమం నిర్వహించారు.

దక్షిణ రాష్ట్రాల విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సమావేశం

ఏప్రిల్ 3, 4, 5 తేదీలలో చిదంబరంలో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, మార్చి 27—దక్షిణ రాష్ట్రాలకు చెందిన విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సమావేశం ఏప్రిల్ మూడు, నాలుగు, అయిదు తేదీలలో చిదంబరం (అన్నామలై నగర్)లో జరుగుతుంది. విశ్వవిద్యాలయాల విద్యకు సంబంధించిన ప్రధాన సమస్యలను ఈ సమావేశంలో పరిశీలిస్తారని, ఆంధ్ర యూనివర్శిటీ ఉపాధ్యక్షులు శ్రీ యస్. బుల్లయ్య ఇటీవల ఇక్కడ తెలియజేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ ఈకార్యక్రమంలో పరిశీలించడానికి కొన్ని ప్రతిపాదనలు తయారుచేసినది శ్రీ బుల్లయ్య పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ కుల నిర్మూలన సంఘం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27— వర్ణాంతర వివాహాలు చేసికున్న వారికి ప్రత్యేక బహుమతులు కలిగించే విధిత్రం రాజ్యాంగాన్ని సవరించడానికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ కుల నిర్మూలన సంఘం సమావేశం విజ్ఞప్తి చేసింది.

సంఘం ప్రెసిడెంటు శ్రీ కె. వీరాస్వామి సమావేశాలకు అధ్యక్షత వహించారు.

ఈ సమస్యపై సంఘం త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి పత్రం సమర్పిస్తుంది.

కుల నిర్మూలనకు సంబంధించి విద్యా సంస్థలలో ప్రచారం చేయడానికి కొత్త పద్ధతి ప్రవేశపెట్టాలని వారు కోరారు.

గన్నవరంలో సేట్ బ్యాంక్ కొత్త భవనానికి డి ఆర్. ఓ. శ్రీ కుమారస్వామిరెడ్డి ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి ఫోటో

నంద్యాలలో కుప్పతెప్పలుగా పేరుకుపోతున్న పత్తి బేళ్లు

రైతులు, వర్తకవర్గాల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నంద్యాల, మార్చి 27—

కర్నూలు జిల్లా నంద్యాలలో కుప్ప తెప్పలుగా పేరుకుపోతున్న పత్తి బేళ్ళను చూసి రైతులు, వ్యాపార వర్గాలవారు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు.

తాలూకాలో సుమారు 25 వేల బేళ్ళ పత్తి తయారవుతున్నది. ఈ మొత్తం పత్తిని లోగడ స్థానిక బెస్టీ కంపెనీవారు వ్యాపారులనుంచి జరీదు చేసేవారు. ప్రస్తుతం బెస్టీ కంపెనీ యాజమాన్యం మారి కొత్తవారు వచ్చి పత్తి బేళ్ళ జరీదును చాల వరకు తగ్గించివేశారు. దానితో స్థానిక వ్యాపారులు చాల ఆందోళన చెందుతున్నట్లు శ్రీ ఎస్. వి. వెంగన్న తెలిపారు.

ప్రస్తుత కష్ట పరిస్థితులను వెంటనే తక్కదిద్దకుంటే పత్తిని పండిస్తున్న రైతులు నష్టపడిపోగలరని ఆందోళన చెందుతున్నారు.

పత్తి పరిశోధన కేంద్రం కల ఈ వర్షంలో ఇటువంటి విపరీతం తగదని. ప్రభుత్వంవారు వెంటనే తగు చర్యలను తీసికొని స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా పత్తిని సరయిన ధరలకు కొని రైతులకు, వ్యాపారులకు న్యాయం చేకూర్చవలెనని కోరుతున్నారు.

వ్యాయామ మండలి వార్షికోత్సవం

నంద్యాల, మార్చి 27— స్థానిక శ్రీ రామకృష్ణ పరమహంస మిషన్; మారుతి వ్యాయామ మండలి 43 వ వార్షికోత్సవం సభకు స్థానిక రెవిన్యూ డివిజన్ అసిస్టు శ్రీ కె. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు, మండలి కార్యదర్శి డాక్టరు వి. తిరుమలరావు వార్షిక నివేదికను చదివారు.

శ్రీ శెట్టి ఓబులపతి, శ్రీ దద్దం సుబ్బరాయుడు, శ్రీ టి. వీరయ్య సభకు ప్రసంగించారు. మునిసిపల్ కమిషనరు శ్రీ ఎస్. మంగాచార్యులు వ్యాయామ క్రీడల విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.

శ్రీ శేషూరి కొండన్న తొలుత సదస్యులను ఆహ్వానించారు.

ఉదయం కీర్తిశేషులు శ్రీరామచంద్రయ్య శ్రీ కశెట్టి వెంకటసుబ్బయ్య దాన మిచ్చిన పొలం రాబడినుంచి పేదలకు అన్నదానం చేశారు.

శ్రీకాశవాణి

బుధవారం, మార్చి 29

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6.55 ప్రబోధగేయాలు. 7.20 వార్తా వ్యాఖ్య. 7.30 వెలిది సుబ్బారావు వేణువు. 8.20 హైదరాబాద్‌వరి, మా॥ 11.45 చిత్ర తరంగిణి. 12.04 వెలిది సుబ్బారావు:వేణువు 1.20 చిత్ర తరంగిణి. 1.30 మహిళా సమాజం, 2.10 పిల్మ్ సంగీతం, సా॥ 5.30 తల్లవల్లి కృష్ణమూర్తి. 6.15 లలితసంగీతం: డి. వి. కనకయ్య. 6.45 వెలగుబాటు. 7.15 వందనీయులు. 7.45 నాటిక (హైదరాబాద్ నుంచి రిలే) 8.15 ఉత్తరయుక్తులోపరి. 8.30 లలిత సంగీతం. 9.15 స్పాట్‌లైట్. 9.45 ప్రాదేశిక మగువసంగీత్. 10.00 తల్లవల్లి కృష్ణమూర్తి.

హైదరాబాద్-ఎ (405.4 మీ)

ఉ॥ 7.15 దేశభక్తి గీతం, 7.20 వార్తా వ్యాఖ్య. 7.30 కె. శేషుబాబు, 8.20 మారెళ్ళ శేషవరావు: వయోలిన్. మా॥ 12.05 చిత్ర సీమ, 1.10 మారెళ్ళ శేషవరావు: వయోలిన్, సా॥ 5.30 విజయవాడవలె, 6.30 గ్రామ సీమలు. 7.00 అనగ అనగ-కథానిక. 7.15 ఇలూ-బాకిరి. 7.30 చిత్రసీమ, 7.45 నాటిక 8.15 కె. శేషుబాబు, 9.15 స్పాట్‌లైట్, 9.45 మళ్ళీ విందాం.

హైదరాబాద్-బి (217.4 మీ)

ఉ॥ 7.05 హిందుస్థానీ సంగీతం, 7.35 పిల్మ్‌గానే 8.10 కర్ణాటక సంగీతం. 8.25 చిత్రసీమ, 9.00 పిల్మ్‌గానే, మా॥ 2.00 పోకిఖాన్: తల్లా, 2.20 పిల్మ్‌గానే: 2.30 కాశ్మీరు సంగీత్ సా॥ 5.30 హిందుస్థానీ సంగీతం. 6.40 వివాహ వయస్సు పెంచడం వల్ల దేశాభ్యుదయం పెరుగుతుంది— గోష్ఠి 7.05 పాశ్చాత్య సంగీతం, 7.20 పల్లెపట్టు 8.05 యుశోద — నాటిక (కన్నడం)రచన: ఆర్. ఇందిర. 9.00 పిల్మ్‌గానే.

మద్రాస్ - ఎ (211.3 మీటర్లు)

ఉ॥ 6.35 సంగీతామృతం టి. ఎస్. రాజరత్నంపిళ్లై: నాదస్వరం. 7.45 సంగీత మాలా: ఘంటసాల వెంకటేశ్వరరావు. 7.55 వీణ: బెంగాయత్రి. రాజేశ్వరీ పద్మనాభం, 9.04 చిత్రగానం, మా॥ 12.04 ఎం, రాజ్యలక్ష్మి: గాత్రం, 12.50 మెల్లిపిళ్లై: టి. ఆర్. పద్మనాభం. 1.39 తిరువెళ్ళూరి వి. పార్థసారథి, వయోలిన్: 2.10 వోలేటి వెంకటేశ్వర్లు, సా॥ 5.04 వనంతా గోపాలకృష్ణన్. 6.45 నేటి విమర్శనం (తమిళం). 6.55 చిత్రగానం, 7.05 రాధ్ధ జానపదగీతాలు ఈరోజు, 8.04 నాటిక (తమిళం). 8.30 వనంతా గోపాలకృష్ణన్, 9.45 పామాలై. 10.00 విదుంబి కేట్టవై.

మద్రాస్-బి (127.4మీ.)

మా॥ 1.04 పాశ్చాత్య సంగీతం, సా॥ 6.30 పాపులర్, పాములు-నాటిక, రచన: సి. వాగాంజనేయులు, పాల్గొనువారు: వల్లం నరసింహారావు, కె. జానకి, ఎన్. వి. ఎస్. వర్మ, బిహెచ్. విజయరావు. 7.15 ఇలయరాజా. 8.15 పాశ్చాత్య సంగీతం. 9.15 స్పాట్‌లైట్, 9.30 తిరుముల్లై వాయిర్ శ్రీనాథం.

ఖమ్మం జిల్లాలో కరవు సహాయక చర్యలకు రు. 30 లక్షల మంజూరు

పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కొత్తగూడెం, మార్చి 27— ఖమ్మం జిల్లాలో వ్యవసాయ, అటవీ, కనీస వ్రాతి పనిలేగా వెనకొచ్చి పరిశ్రమలకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జంగం వెంగళరావు ఇటీవల ఇక్కడి అన్నారు. ఆయన ఇక్కడి 'పిగ్ ఐరన్' పరిశ్రమకు శంకుస్థాపన చేశారు

కొత్తగా నెలకొల్పిన 'సుజన' తెలుగు పక్షపత్రిక ప్రథమసంచికను ఆయనఆవిష్కరించారు.

ఖమ్మం జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ ఎం. కృష్ణమూర్తి ఈ పత్రికకు సంపాదకులు.

రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకుపోవాలన్న ప్రజల కోర్కెను సఫలీకృతం చేయడానికి తాము పూర్తిగా కృషి చేయాలని శ్రీ వెంగళరావు అన్నారు.

పరిశ్రమలకు ఖమ్మంజిల్లా అనువైనదని అయితే పారిశ్రామిక వేత్తలు ఆశించే విధంగా సరైన వాతావరణం కలుగజేయటం చేయాలని ఆయన అన్నారు.

శ్రీ విద్యాసాగర్ మేనేజింగ్ డైరెక్టరుగా సింగరేణి బొగ్గుగనులు తమ నష్టాన్ని భర్తీ చేసుకొన గల్గుతున్నందుకు ఆయన హర్షం వ్యక్తంచేశారు. ఈబొగ్గుగనులు తిరిగి తమ గతవైభవాన్ని దాటి చెప్పగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఖమ్మంజిల్లాలో కరవు సహాయక చర్యల కింద ప్రభుత్వం రు. 30 లక్షలు మంజూరు చేసినట్లు మంత్రి తెలియజేశారు. ఈసొమ్మును డిసెంబరు నెలకు ముందుగానే అర్పు చేయనున్నట్లు ఆయన వివరించారు అవసరమైతే మరిన్ని నిధులను ప్రభుత్వం మంజూరు చేయగలదని ఆయన అన్నారు.

గుంటూరులో హిందు కాలేజి వార్షికోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, మార్చి 27— ఇక్కడి హిందూ కాలేజి వార్షికోత్సవం కార్యక్రమాలు రెండు రోజులపాటు పెద్దఎత్తున జరిగాయి. వార్షికోత్సవానికి మెడికల్ కాలేజి రిటైర్డు ప్రిన్సిపాల్ డాక్టరు పిన్నమనేని నరసింహారావు ముఖ్యఅతిథిగా వచ్చారు.

సభకు కాలేజి కమిటి ప్రెసిడెంటు శ్రీ మాదవపెద్ది హనుమంతరావు అధ్యక్షత వహించారు. తొలుత ప్రిన్సిపాల్ ఇన్ ఛార్జ్ శ్రీ పి. వి. రమణారావు స్వాగతం పలికారు. శ్రీమతి జి. ఆర్. కె. హరిరావు బహుమతులను పంచారు. విద్యార్థి శ్రీ పి. శంకరరావు వందన సమర్పణ చేశారు.

విద్యార్థి దినోత్సవానికి కాలేజి కమిటి కార్యదర్శి ఎస్.శ్రీ ఎస్.ఆర్. పంతులుఅధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎస్. శుంద్రశేఖరన్ వచ్చారు.

శ్రీమతి ఎస్. శుంద్రశేఖరన్ క్రీడాకారులకు బహుమతులను పంచిపెట్టారు. విద్యార్థి శ్రీ జి. రమేష్ చంద్రదిత్ వందన సమర్పణ చేశారు.

ప్రాంతీయ వ్యత్యాసాల నిర్మూలనకు గట్టి కృషి

రాజకీయవాదులకు విజయవాడ సభలో విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 27— రాష్ట్రం ప్రాంతీయ వ్యత్యాసాల నిర్మూలనకు రాజకీయవాదులు చిత్తశుద్ధితో, రాజకీయ దృక్పథంతో గట్టి కృషిని చేయవలెనని నిన్న ఇక్కడ జరిగిన అభ్యుదయ వేదిక సభలో పలువురు ప్రముఖులు విజ్ఞప్తి చేశారు

అభ్యుదయ వేదిక ఆధ్వర్యాన ఇక్కడి సూర్యారావుపేట ప్రగతి వికాస్ స్కూల్ ఆవరణంలో జరిగిన ఈ సభకు ఆంధ్ర ఎమ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంటు శ్రీ యు. సుందరి తుంద్రశేఖరి అధ్యక్షత వహించారు. సమగ్రమైన సభకాలు లేకపోవడం ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగవని, ఆర్థిక వ్యత్యాసాలతోపాటు రాజకీయమైన వ్యత్యాసాలు కూడా ప్రాంతీయ అసంతృప్తిని కలిగించే అవకాశాలు వున్నాయని అన్నారు.

నవయుగ ఫిలిమ్స్ మేనేజరు శ్రీ కొత్త గుప్త నరసయ్య మాట్లాడుతూ ప్రాంతీయ అభివృద్ధి అనేది ఆ యా ప్రదేశాల నైసర్గిక పరిస్థితులమీద కూడా ఆధారపడి వుంటుందని. ఈ దృష్ట్యా ఒక్కొక్క జిల్లాలోనే వ్యత్యాసాలు వుంటాయని, మన రాష్ట్రానికి అసలు ఆర్థిక సహాయ సంపదే లేదని అయినప్పటికీ ఈ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సశాస్త్రీయంగా కృషి పల్సి ఎలా తొడ్పడగలదని ప్రశ్నించారు

"ఇండియన్ ఎక్స్‌ప్రెస్" న్యూస్ ఎడిటర్ శ్రీ జి. వి. రావువరావు ఉపన్యసిస్తూ, మనకు కావలసింది శాస్త్రీయ అభివృద్ధి అని. ఒక ప్రాంతంవారు మరొక ప్రాంతంవారి మీద ఆధారపడడం అంత మంచిది కాదు. స్వీయ వనరులమీదనే ఆధారపడవలెనని. ఆంధ్ర రాజకీయ నాయకులు వేర్పాటు కాలేక పోతున్నారని, వీరిలో రాజకీయ చైతన్యం బాగా తక్కువగా కనపడుతున్నదని. కులమత, ముతాతత్వాలతో కొట్టుకులాడుతున్న రాజకీయ వాదులు రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధిపరచలేరని. అవ మన మనసులలోనుంచి, విపంటుపు నుంచి "వ్యత్యాసాలు" అనే పదాన్నే తీసివేసి సర్వ సమగ్రమైన అభ్యున్నతి సాధనకు గట్టి పూనిక వహించవలెనని అభిప్రాయపడినారు.

"ఆంధ్రజ్యోతి" న్యూస్ ఎడిటర్ శ్రీ పొట్టూరి వీరభద్రరావు ప్రసంగిస్తూ. ప్రాంతీయ వ్యత్యాసాల గురించి రాగద్వేష రహితంగా విస్పష్టీకరంగా ఆలోచించవలెనని, భౌతిక వ్యత్యాసాలను, మానసిక వ్యత్యాసాలను మదింపువేసికొనవలెనని. భౌతిక వ్యత్యాసాలు దేశ ప్రజలను ఎలా పీడిస్తున్నాయని వివరించిన అవిరళమైన కృషిద్వారా ఈ వ్యత్యాసాలను నిర్మూలించవచ్చునని, పనులను, శ్రామిక శక్తిని పూర్తిగా వినియోగించుకోవలెనని. అయితే, అదే సమయంలో ప్రాంతీయ వ్యత్యాసం పేర అభివృద్ధిచెందిన ప్రాంతాలను పూర్తిగా విస్మరించరాదని. విస్మరిస్తే అసంతృప్తికి హేతువు కాగలదని. ప్రభుత్వం సమగ్రంగా ఆలోచించి అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి సల్పవలసిన పక్కాజేందాలు.

"ఆంధ్ర పత్రిక" సహాయ సంపాదకులు శ్రీ వి.వి నరసింహారావు తమ ఉపన్యాసంలో వ్యత్యాసాల నిర్మూలనకు ప్రణాళిక కావలెనని, ప్రకృతిసిద్ధమైన వ్యత్యాసాలు తొలగించుకొని ప్రత్యేక విధానాలను ప్రవేశపెడవలెనని, స్థానిక పరిస్థితులను దృష్టిలో వుంచుకొని వివిధ ప్రాంతాలలో వనరులను జనశక్తిని సమీకరించవలెనని, వీటిని ఉపయోగించుకునే విధానాలను రూపకల్పన జరగవలెనని, వ్యత్యాసాలను పెంచుతున్నది ప్రభుత్వం, దానివిధానాలేనని, రాజకీయ నాయకులు వ్యత్యాసాల నిర్మూలనకు చిత్తశుద్ధితో, ప్రణాళికాబద్ధంగా కృషిచేయడం లేదని, మన మానసిక, సాంఘిక దృక్పథాలు మారవలెనని అంటూ, ప్రాంతీయ అవమానతలు తొంగవలెనంటే ప్రాంతీయుడైన దృష్టి కావలెనని సూచించారు.

పారిశ్రామికవేత్త శ్రీ పొన్నం వీరరాఘవయ్య సభలో పాల్గొంటూ అవమానతలను అధిగమించే శక్తి ప్రజలకు వున్నదని, ముఖ్యంగా ప్రజల తలపరి పగటు అదాయం పెరగవలెనని, వెంటనే పారిశ్రామిక వికేంద్రీకరణ చాల అవసరమని, ప్రభుత్వం అవసరమైన విధానాలవల్ల కొన్ని వ్యత్యాసాలు ఏర్పడుతున్నాయని, పారిశ్రామికులకు ప్రోత్సాహం నివ్వవలెనని, లంచగొండితనం కూడా ఈ వ్యత్యాసాల విస్తరణకు కొంత దోహదపడుతున్నదని. ఎద్యావంతులు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావలెనని అన్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే మజదూర్ యూనియన్ ప్రెసిడెంటు శ్రీ కె. ఎస్. ఎన్. మూర్తి మాటాడుతూ కొన్ని వాస్తవాలను ప్రజలకు వివరిస్తూ పుంజవలెనని కోరారు. స్వాతంత్ర్యానంతరం రైల్వేల అభివృద్ధి విషయంలో జరిగిన తతంగాలను ఆయన ఉటంకిస్తూ విమర్శించారు. రాజకీయవాదులు తమ దృక్పథాలను మార్చుకొనవలసిన ఆవశ్యకతను విజ్ఞప్తి చేశారు.

తొలుత అభ్యుదయ వేదిక ప్రధాన కార్యదర్శి శ్రీ అమ్మిమిల్లి పూర్ణచంద్రరావు స్వాగతం పలికారు. కోశాధికారి శ్రీ ఆర్. జి. కె. వి ప్రసాద్ అభినందనలతో సభ విజయవంతంగా ముగిసినది.

నాటు పొగాకుకు ఎక్స్‌పోర్ట్ డ్యూటీ

తగ్గింపుకు కేంద్ర మంత్రికి శ్రీ వెంకటరావు విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 27— నాటు ప

'అవినీతిపరులైనవారిని సంఘంనుంచి వెలివేయాలి'

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ సూచన

న్యూఢిల్లీ మార్చి 27—

పన్నుల ఎగవేత, దొంగరవాణా, అవినీతి పద్ధతులు, కులతత్వం, అస్పృశ్యత వంటి వాటికి పాల్పడే వారిని సాంఘికంగా బహిష్కరించవలసిందని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆదర్శజీవనపాటు జరిగే జాతీయ రచయిత శిబిరానికి ప్రారంభోత్సవంచేస్తూ ఆర్థిక మంత్రి ఈ విజ్ఞప్తి చేశారు.

సాంఘిక వ్యతిరేక ప్రవర్తన కొనసాగి వస్తకాలం, నేరస్తులకు సంఘంలో సానం వున్నంతవరకు సమాజాన్ని సంస్కరించడంలో తప్పబద్ధంగా కృషి జయప్రదం కాదని శ్రీ చవాన్ అన్నారు.

ఇవన్నీ నేరాలని, ఈ నేరాలను సమాజం సహిస్తున్నంతకాలం సమాజం బాగుపడబోదన్నారు.

కొత్త సాంఘిక, ఆర్థిక వ్యవస్థను త్వరితంగా నిర్మించడానికి మొత్తం జాతీయ వనరులను తక్షణం సమీకరించవలసిన అవసరం ఉందని ఆర్థిక మంత్రి చెప్పారు. అప్పుడే, భవిష్యత్తులో సామాన్యునికి అన్ని అవకాశాలు కల్పించారని. దేశానికి తన శక్తి కొలదీ పనిచేసేటట్టు చేయాలన్న లక్ష్యసాధనకు హామీగా ఇంటుందని ఆయన అన్నారు.

సమాజంలో ప్రముఖ స్థానాలైన రచయితలంటే, లోపాలను బహిర్గతపరచడం కాదు. కొత్త ఉదాత్తభావాలను స్వీకరించే వాతావరణం, కొత్త మానవ విలువలను సృష్టించడంలో, అన్యాయానికి, వివక్షకు దానాలకు వ్యతిరేకంగా ఆందోళన చేయడంలో ప్రత్యేకబాధ్యతవుందని శ్రీ చవాన్ చెప్పారు.

ప్రస్తుత సాంఘిక ఆర్థిక విషయాలకు సంబంధించిన వాస్తవాలకు వృత్తాత్మక రచనలు దూరంగా వుండకూడదని ఆర్థిక మంత్రి తెలియజేశారు.

మీద వ్రాసే రచనలలో సామాన్యుని మనోభావాలు, వాంఛలు, భయాలు, వారి జయాపజయాలు ప్రతిబింబించాలని ఆయన అన్నారు.

మంచి భవిష్యత్తు కోసం కొత్త సాంఘిక ఆర్థిక వ్యవస్థ రూపకల్పనలో సామాన్యుని జీవితం చిత్రించడంద్వారా ప్రముఖ పాత్ర రచయితలు వహించగలరని శ్రీ చవాన్ తెలియజేశారు.

కొద్దిమంది మేధావులు ప్రగతి పథంలో ఆలోచించడం మాత్రమే చాలదని, సామాన్య మానవులందరూ అధునాతన భావాలను ఆమోదించడం ద్వారానే సాంఘిక, ఆర్థిక వ్యవస్థలను త్వరితంగా సంస్కరించగలమని ఆర్థిక మంత్రి వివరించారు.

ప్రఖ్యాత క్రికెట్ క్రీడాకారుడు శ్రీ అజిత్ వాడేకర్ రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నుంచి పద్మశ్రీ అవార్డు స్వీకరిస్తున్న దృశ్యం



ప్రఖ్యాత చలనచిత్ర తార వహీదా రహమాన్ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నుంచి పద్మశ్రీ అవార్డు స్వీకరిస్తున్న దృశ్యం

"ఆగ్నేయ ఆసియాలో పెరిగిన ఇండియా ప్రతిష్ఠ"

ఫిలిప్పీన్స్ పర్యటన అనంతరం లఘుపరిశ్రమలశాఖ డెవలప్‌మెంట్ కమిషనర్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 27—

అంతర్జాతీయ సంస్థలలో బంగ్లాదేశ్ సమస్యపట్ల, పాకిస్తాన్‌తో యుద్ధంలో సాధించిన విజయాలపట్ల ఇండియా వ్యక్తపరచిన స్పష్టమైన వైఖరి-ఆగ్నేయాసియాలో, ముఖ్యంగా ఫిలిప్పైన్స్‌లో భారతదేశం ప్రతిష్ఠను ఇనుమడింపచేసినదని భారతీయ లఘు పరిశ్రమల డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీ కె. ఎల్. నంజప్ప చెప్పారు.

ఫిలిప్పైన్స్‌లో లఘుపరిశ్రమల అభివృద్ధికి దోహపడించిన ఎతకాలను అధ్యయనం చేసేందుకు సమితి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నిపుణుడుగా శ్రీ నంజప్ప ఫిలిప్పీన్స్ వెళ్ళారు.

"ఈప్రాంతంలో వివిధ దేశాలలో ఆర్థిక, రాజకీయ సంబంధాలు పెంపొందించుకొనేందుకు ఆగ్నేయాసియాలో కనపడుతున్న నూతన ధోరణిని ఇటు ప్రభుత్వమూ, అటు ప్రయివేట్ రంగాలు సద్వినియోగపరచుకోవాలి" అని శ్రీ నంజప్ప ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

ఇరుదేశాలలో ఫిలిప్పైన్స్‌లో సంబంధాలను విస్తరించినప్పటికీ, దానిలో ఎక్కువ వాణిజ్యం లేకపోయినప్పటికీ, ఇండియాపట్ల ఫిలిప్పైన్స్ ప్రభుత్వానికి, వారిశ్రామిక వేత్తలకు చాలా గౌరవం వున్నదని ఆయన అన్నారు. ఇండియాలో తయారైన వస్తువులను వాడు అమితాసక్తి కల్పిస్తారని అన్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ పరికరాలు, యంత్రాలు, యంత్ర పరికరాలపట్ల ఆసక్తి వ్యక్తపరిచారని శ్రీ నంజప్ప అన్నారు.

ప్రత్యేక వాణిజ్యం లేనందువల్ల లిఫ్ ఇక్కడికి సుమారు 24 కిలోమీటర్ల దూరంలో ఉన్న, తన కవసరమైన ట్రాన్సిస్టర్ రేడియో రెండు విమానాలు డీకొని కూలిపోగా ఎనిమిదిమంది మరణించారు.

రెండు విమానాలు డీకొనగా ఎనిమిది మంది మరణం

జోహాన్స్‌బర్గ్, మార్చి 27— దక్షిణ రోడ్డేషియా సరిహద్దుకు సుమారు 24 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎయిర్ కమర్షియల్ ట్రాన్సిస్టర్ రేడియో రెండు విమానాలు డీకొని కూలిపోగా ఎనిమిదిమంది మృతి చెందారు. యంత్ర పరికరాలు మిదిమంది మరణించారు.

ఎల్‌సాల్వాడార్‌లో తిరుగుబాటు నాయకుల అరెస్టు

ఎల్‌సాల్వాడార్, మార్చి 27— సెంట్రల్ అమెరికాలోని ఎల్‌సాల్వాడార్ రివల్యూషనరీ ప్రెసిడెంట్ ఫ్రెడెరిక్ శాంచెజ్ హెర్నాండెజ్‌పై శనివారంనాడు విఫల తిరుగుబాటు ప్రయత్నం చేసిన వామపక్ష క్రిస్టియన్ డెమోక్రాట్ నాయకులను పోలీసులు డిటైన్ చేశారు. వారికి మరణశిక్షలు విధించబడుతున్నట్టు సైనికాధికారి ఒకరు ప్రకటించారు.

కడచిన నెలలో ప్రెసిడెంట్ పదవికి జరిగిన ఎన్నికలలో సైనికాధికారి కర్నల్ బెంజమిన్ మిజిటియా, క్రిస్టియన్ డెమొక్రాట్లు వాయుకుడు నాపోలియన్ ఓజుఆర్జే ఓడిపోయారు. వారిని దేశద్రోహం రాజద్రోహం నేరాల క్రింద విచారించబడుతున్నారు.

ప్రభుత్వానికి పిడియురైన వైన్యం టాంకులతో తిరుగుబాటుదారుల కేంద్ర కార్యాలయంపై దాడి జరపగా తిరుగుబాటుదారులు లొంగిపోయినట్టు కోస్టారికన్ విదేశాంగ శాఖ తెలిపింది.

తనను, తన 16 ఎండ్ల కుమార్తెను తిరుగుబాటుదారులు ఫైదీలుగా పట్టుకొన్నట్లు తరువాత వైన్యం దాడి సందర్భంగా విడిచిపెట్టినట్లు ప్రెసిడెంట్ శాంచెజ్ తెలిపారు.

విన్నట్టి స్థానాలలో సుమారు 300 మంది గాయపడినట్టు తెలుస్తున్నది. బయట ప్రసారంతో ఎల్‌సాల్వాడార్ రివల్యూషన్‌కు తిరుగుబాటుదార్ల సంబంధాలు తెలిపేశారు.

విఫల తిరుగుబాటు సంబంధం విద్యుత్ శక్తి, నిటి సరఫరాకూడా బంద్ చేశారు.

ప్రెసిడెంట్ శాంచెజ్ రేడియో మాస్టర్ లా ప్రకటించారు. రాజ్యాంగం సస్పెండ్ చేశారు.

బ్యోనోస్ఏర్స్, మార్చి 27— తమ ఆధీనంలో వున్న ఇటాలియన్ వ్యాపారస్థుడు ఒకరిని ఉరితీసే కాలపరిమితిని మరి 35 గంటలు పొడిగించినట్టు మార్క్సిస్టు గెరిల్లాలు నిన్న ఒక ప్రకటనలో తెలిపారు.

విజయవాడ-మద్రాసు రైల్వే విద్యుదీకరణ కేంద్ర కార్యాలయం

విజయవాడలో నెలకొల్పేందుకు రైల్వే మంత్రి వాగ్దానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 27— విజయవాడ-మద్రాసు రైల్వే విద్యుదీకరణ పనిని విజయవాడ నుంచి ప్రారంభించాలని, ఎలెక్ట్రిక్ లోకో షెడ్డును విజయవాడలోనే నిర్మించాలని నేటి ఉదయం ఇక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. కె. చైతన్య తెలియచేశారు.

రైల్వే విద్యుదీకరణకు మొత్తం పథకానికి 53.88 కోట్ల రూపాయలు వ్యయమగునని. అందులో ఎలెక్ట్రిఫికేషన్‌కు 31.61 కోట్లు, ఎలెక్ట్రిక్ రోలింగ్ స్టాక్‌కు 16.49 కోట్లు, వడీ మిండువలె 4.78 కోట్లు నిధి యింపబడినదని ఆయన పేర్కొన్నారు.

20 మంది పార్లమెంటు సభ్యులు రైల్వే మంత్రి శ్రీ హనుమంతయ్యను కలుసుకొని విజయవాడ-మద్రాసు రైల్వే విద్యుదీకరణ కేంద్ర కార్యాలయాన్ని విజయవాడలోనే నెలకొల్పాలని చెబుతూ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. రైల్వేమంత్రిపార్లమెంటు సభ్యులు సమర్పించిన వినతిపత్రాన్ని సావధానంగా, సానుభూతితో పరిశీలించగలమని వాగ్దానం చేసినట్టు తెలియజేశారు.

శ్రీ చైతన్య ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును కలుసుకొని, రైల్వే మంత్రితో జరిగిన చర్చలను వివరించామని అన్నారు. రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీమతి టి. జయప్రద, మంత్రి శ్రీ దాసం శ్రీరామమూర్తి సభ్యులు విద్యుదీకరణ పథకం వివరయంలో సహకరించేందుకు తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

ఎం. పి.ల రాయబారానికి రైల్వే మంత్రి హామీ

న్యూఢిల్లీ, మార్చి 27— ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 200 మంది పార్లమెంటు సభ్యులు మొన్న ఇక్కడ రైల్వే మంత్రి శ్రీ కె. హనుమంతయ్యను కలుసుకొని, విజయవాడ-మద్రాసు విద్యుదీకరణ పథకం కేంద్ర కార్యాలయాన్ని విజయవాడ వద్ద ఏర్పాటు చేయాలని కోరుతూ విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

ఆ పథకం దక్షిణ మధ్య రైల్వేక్రింద మందూరు అయినందున కేంద్ర కార్యాలయాన్ని ఆ రైల్వే ప్రాంతంలోనే ఏర్పాటు చేయడం పరియైనదని వారు వివరించారు.

సభ్యులు చెప్పిన విషయాలను మంత్రి సావధానంగా విని, ఆ విషయం గురించి సానుభూతితో పరిశీలిస్తామని చెప్పారు. ఈ ఎతకానికి మొత్తం 50 కోట్ల రూపాయలు వ్యయం అవుతుంది.

తన భవిష్యత్తు పట్ల డి. ఎం. కె. ఆందోళన

అసెంబ్లీ ఎన్నికలలో ప్రాంతీయపక్షాల హర్తి నిర్మూలనే కారణమని కేంద్ర మంత్రి వ్యాఖ్య

తిరుచిరాపల్లి, మార్చి 27—

దేశంలో రాజకీయ ధోరణి శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన గల కాంగ్రెసుకు అనుకూలంగా మారిందని, క్రిందటి సంవత్సరం పార్లమెంటు మధ్యంతరం ఎన్నికలలో, రాష్ట్ర శాసన సభలకు ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెసుకు ప్రజలు అఖండ విజయాన్ని చేకూర్చారని కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న రాత్రి ఇక్కడ పేర్కొన్నారు.

మొత్తం 2718 అసెంబ్లీ స్థానాలలో 1924 స్థానాలను, లోకసభలో 76 శాతం స్థానాలను కాంగ్రెసు గెలుచుకున్నట్టు ఆయన తెలియజేశారు.

కాంగ్రెసు విజయోత్సవం సందర్భంలో ఏర్పాటైన బహిరంగసభలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ, డి. ఎం. కె. తో కాంగ్రెసు పొత్తు విచ్ఛిన్నం కావడం, మొన్నటి ఎన్నికలలో స్పష్టమైన విధంగా జనసమూహం వంటి ప్రాంతీయ పక్షాలు పూర్తిగా తుడిచిపెట్టుకొనిపోవడం హర్షదాయకమని తెలిపారు.

కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాధికారాన్ని హస్తగతం చేసికొనగలమని కలలుగన్న జనసంఘంవంటి ప్రాంతీయ పక్షంకు భవిష్యత్తు పూజ్యమని. అభియంకుప్పం వియోగక వర్గంనుంచి పుదుచ్చేరి అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలలో డి. ఎం. కె. అభ్యర్థిని పొందిననాటినుంచి తమిళనాడులో పాలక పక్షంగా వున్న డి. ఎం. కె. తన భవిష్యత్తు ఏ విధంగా వుంటుందోనని కలవరం చెందుతున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

పోషరిస్తు కార్యక్రమాలను అమలు పరచడంలో కేంద్రంతో సహకరించవలసిందిగా డి. ఎం. కె. కు ఆయన విజ్ఞప్తి చేశారు.

పడవ ప్రయాణం పోటీలో ఇద్దరు సోదరుల మృతి

నిడ్డీ, మార్చి 27— పడవ ప్రయాణ పోటీలలో ప్రసంద ప్రసిద్ధి కెక్కిన ఇద్దరు సోదరులు నిన్న నిడ్డీ సమీపాన తమ బోటు పసుద్రంలోని ఒక గండశిలకు డీకొని, గాలికి ఎగిరి పడడంతో నీట మునిగి మరి పోయారు.

వీరు 80 మైళ్ళ రేసులో పాల్గొన్న సందర్భంగా ఈ దుర్ఘటన జరిగింది.

వీరు దాండ్స్ ఓయిట్ టైర్, ఆయని సోదరుడు పాల్.

చిన్న పట్టణాలలో డేవిస్‌కప్ పోటీల అవశ్యకత

శ్రీ రామనాథన్ కృష్ణన్ అభిప్రాయం

బెంగుళూరు, మార్చి 27— దేశంలో మరుగుపడ్డ ప్రతిభాశేషాలను వెలికి తీసేందుకు టెన్నిస్ ఆటను చిన్న చిన్న పట్టణాలలో కూడా ప్రవేశపెట్టవలసిన అవసరం వున్నదని, ప్రఖ్యాత టెన్నిస్ క్రీడాకారుడు శ్రీ రామనాథన్ కృష్ణన్ పేర్కొన్నారు.

మద్రాసునుంచి ప్రచురితమయ్యే "స్పోర్ట్స్ ఇండియా" పత్రికకు ఒక వ్యాసం వ్రాస్తూ, ప్రస్తుతం టెన్నిస్ ఆట అభివృద్ధికి కావలసిన సౌకర్యాలు పెద్ద పట్టణాలలో మాత్రమే లభ్యమవుతున్నాయని. ఈ ఆటలో ప్రతిభగల యువకులు మారుమూల పట్టణాలలో కూడా వుంటారని. వారికి అవకాశాలు కల్పించవలసిన అవసరం ఎంతైనా వున్నదని శ్రీ కృష్ణన్ పేర్కొన్నారు.

డేవిస్‌కప్ పోటీలను పెద్దపట్టణాలలో నిర్వహించడం ప్రారంభించాలని ఆయన అన్నారు.

బ్రిడ్జిటౌన్ క్రికెట్ పోటీ

బ్రిడ్జిటౌన్, మార్చి 27— న్యూజిలాండ్‌పై జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్టు పోటీ రెండవ ఇన్నింగ్స్‌లో వర్షంగల రోజు చివరి అటమగిసే సమయానికి వెస్టిండీస్ జట్టు అయిదు వికెట్లు నష్టానికి 297 పరుగులు చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ జట్టు 289 పరుగులు చేసికలిపి వుంది.

మొదటి ఇన్నింగ్స్ స్కోరు వెస్టిండీస్: 133. న్యూజిలాండ్ 422

వెంట్రప్రగడ, మార్చి 27— కృష్ణా జిల్లా వెంట్రప్రగడ పంచాయతీలో 1971-72 పన్నులను నూటికి నూరుపాళ్లు వసూలు చేశారు.

ఆరోగ్యంగా వుండేందుకు మార్గదర్శకులు

డా॥ రాయ్ (Govt. Regd.)

సెక్స్ స్పెషలిస్టు

(గుప్త రోగ వివరణ నిపుణులు) సంప్రదించు వేళలు: ఉ॥ 8-1, సా॥ 4-9-30

రాయ్ మెడికల్ హాల్

అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ. 3



"జీవికై పనిచేయడం ప్రాథమిక సత్యం"

గుర్తింపుకై ప్రభుత్వానికి అఖిల భారత విద్యార్థి నాయకుల సదస్సు విజ్ఞప్తి

లక్నో, మార్చి 27—

పనిచేసుకునే హక్కును ప్రాథమికమైన హక్కుగా గుర్తించాలని, నిరుద్యోగభృతికి అవకాశం కల్పించాలని అఖిల భారత విద్యార్థి నాయకుల సదస్సు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

ఈ సదస్సు ఇక్కడ రెండు రోజులుగా జరుగుతున్నది. నిన్న ముగిసింది.

నాలవ ప్రణాళికలో ఉపాధి కల్పనకు నిర్ణీత కాలంలో అమలుపరచదగ్గ పథకం చేర్చాలని కోరుతూ ఒక తీర్మానంలో సదస్సు కోరింది. అనేక తీర్మానాలు ఆమోదించింది. తీర్మానాలను అమలుజరిపించేందుకు కార్యక్రమ సంఘం ఏర్పడింది.

చిన్నదిన్న పరిశ్రమల స్థాపనకై నిరుద్యోగులైన విద్యాధికులకు స్వల్పమైన వడ్డీపై ఋణాలు ఇవ్వడంద్వారా గ్రామీణ స్థాయిలో పెట్టుబడులకు అవకాశాలు కల్పించవలసిందిగా సదస్సు జాతీయమైన బ్యాంకులను అర్థించింది.

నిరుద్యోగులైన విద్యాధికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రస్తుత విద్యా విధానం, విద్యా సంబంధాలలో విద్యార్థుల ప్రాతినిధ్యం మున్నగు సమస్యలను సదస్సు చర్చించింది.

బెనారస్, అలీగఢ్ యూనివర్సిటీలకు "హిందు "ముస్లిం" అనే పేర్లను తొలగించవలసిందిగా సదస్సు కోరింది.

టర్కీలో ఆత్యయిక స్థితి పొడిగింపు

అంకారా, మార్చి 27— టర్కీలో మరి రెండు నెలలపాటు ఆత్యయిక స్థితిని పొడిగిస్తూ నిన్న పార్లమెంటు నిర్ణయం తీసుకున్నది. నిన్నటి సమావేశంలో పార్లమెంటు సభ్యులు ఒకరిపై ఒకరు చేతులుదూస్తూ, స్పీకర్ వేదికపైకి కుర్చీలు విసిరారు.

దేశంలో వామపక్ష విద్రోహకర్యలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కోరికపైన ఆత్యయిక స్థితిని పొడిగించడం జరిగింది.

Printed and Publishedby K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10,
Editor : Narla Venkateswara Rao